




# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 03-12-2021 VIJAYABHANU DAILY ⋆ VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 65 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## నేనున్నాను.. ధైర్యంగా ఉండండి

### వరదల్లో ఇళ్లు కోల్పోయిన వారికి 5 సెంట్ల స్థలంలో ఇల్లు

### వరద బాధితులతో సీఎం జగన్



కడప: ఇటీవల కురిసిన వర్షాలు, వరదల్లో తీవ్రంగా దెబ్బతిన్న గ్రామాల్లో ఏపీ సీఎం జగన్ పర్యటిస్తున్నారు. కడప జిల్లా రాజంపేట నియోజకవర్గంలోని పులపుత్తూరులో బాధితులతో సీఎం మాట్లాడారు. గ్రామంలో తిరుగుతూ వారిని పరామర్శించారు. ఇళ్లు కోల్పోయిన వరద బాధితులు సీఎం వద్ద తమ గోడు వెల్లబోసుకున్నారు. వరదలతో సర్వం కోల్పోయామని.. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని జగన్‌ను వేడుకున్నారు. ఈ సందర్భంగా సీఎం వారికి భరోసా ఇచ్చారు. 'నేనున్నాను.. ధైర్యంగా ఉండండి' అని జగన్ హామీ ఇచ్చారు. ఇళ్లు కోల్పోయిన బాధితులకు ఇచ్చిన రూ.90వేల సాయం సరిపోదని.. ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీఎంను కోరారు. ఇళ్లు నిర్మించే బాధ్యత నాది.. అన్ని విధాలుగా ఆదుకుంటానని జగన్ వారికి చెప్పారు. అనంతరం గ్రామంలో వరద పరిస్థితిపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సీఎం పరిశీలించారు.


**వరదల్లో ఇళ్లు కోల్పోయిన వారికి 5సెంట్ల స్థలంలో ఇల్లు: జగన్**

భారీ వర్షాలు, వరదల కారణంగా ఇళ్లు కోల్పోయిన వారికి అయిదు సెంట్ల స్థలంలో ఇల్లు నిర్మించి ఇస్తామని ఏపీ సీఎం జగన్ ప్రకటించారు. కడప జిల్లా రాజంపేట మండలం పులపుత్తూరులో వరద బాధితులను సీఎం పరామర్శించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. పులపుత్తూరులో 293 ఇళ్లు దెబ్బతిన్నాయని, వారందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పంటలు నష్టపోయిన రైతులందరికీ పరిహారం ఇస్తామని ప్రకటించారు. పొలాల్లో ఇసుక మేటలు తొలగించడానికి హెక్టారుకు రూ.12వేలు ఇస్తామని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా అందరికీ ఉపాధి కల్పిస్తామన్నారు. వరదల కారణంగా డ్వాక్రా డబ్బులు చెల్లించలేమని మహిళలు ఆవేదన వ్యక్తం చేయగా.. ఏడాది పాటు మారటోరియం విధిస్తామని సీఎం వారికి హామీ ఇచ్చారు. వాహనాలు కోల్పోయిన వారికి కూడా సాయం చేస్తామని సీఎం ప్రకటించారు. యువత కోసం జాబ్ మేళా ఏర్పాటు చేసి ప్రైవేటు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. పది రోజుల్లో అన్ని సహాయ కార్యక్రమాలు చేస్తామని పేర్కొన్నారు. ఎగువ మందపల్లిలో వరద బాధితులను సీఎం పరామర్శించారు. తొమ్మిది మంది కుటుంబ సభ్యులను కోల్పోయిన పూజారి రామమూర్తిని సీఎం ఓదార్చి భరోసా ఇచ్చారు.

### పోలవరం సవరించిన అంచనాలకు

## వెంటనే ఆమోదం ఇవ్వండి

- ఆందోళనకరంగా ఆనకట్టల భద్రత
- అంతరాష్ట్ర వివాదాల పరిష్కారానికి వేదిక
- కమిటీలో రాష్ట్రాల ప్రాతినిధ్యం పెంచాలి
- ఏపీలో 31 ఆనకట్టలను పునరుద్ధరించాలి
- రాజ్యసభలో జలశక్తి మంత్రికి విజయసాయి రెడ్డి విజ్ఞప్తి



న్యూఢిల్లీ (విజయభాను న్యూస్) : పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించి సవరించిన అంచనా వ్యయాన్నివెంటనే ఆమోదించాలని రాజ్యసభలో గురువారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి కేంద్ర జలశక్తి మంత్రికి విజ్ఞప్తి చేశారు. సవరించిన అంచనా వ్యయానికి టెక్నికల్ అడ్వైజరీ కమిటీతోపాటు రివైజ్డ్ కాస్ట్ కమిటీ కూడా ఆమోదం తెలిపినప్పటికీ ఆ మేరకు నిధుల విడుదలకు ఆమోదం తెలపడం లో జరుగుతున్న జాప్యం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రయోజనాలను, ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని సవరించిన అంచనాలకు త్వరితగతిన ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు.

ఆనకట్ట భద్రతా బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొంటూ విజయసాయి రెడ్డి ఇలా అన్నారు. ఆనకట్టల భద్రతపై జాతీయ విధానం ఉండాలని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ఏనాడో గుర్తించారు. ఆ మేరకు ఆయన ముఖ్యమంత్రిగా ఉండగా ఆనకట్టల భద్రతపై పార్లమెంట్‌లో

తరువాయి 2లో..

## 11 మంది వైకాపా అభ్యర్థులు ఎమ్మెల్సీలుగా ఎన్నిక

### - రాష్ట్ర ఎన్నికల సంఘం



అమరావతి (విజయభాను న్యూస్) : స్థానిక సంస్థల కోటాలో 11 మంది వైకాపాకు చెందిన అభ్యర్థులు శాసనమండలి సభ్యులుగా ఎన్నికైనట్టు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కె.విజయానంద్ అధికారిక నోటిఫికేషన్ జారీ చేశారు. మొత్తం 8 జిల్లాల్లోని స్థానిక సంస్థల నుంచి వీరంతా ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌లో పేర్కొంది. అనంతపురం నుంచి యల్లారెడ్డిగారి శివరామిరెడ్డి, కృష్ణా జిల్లా నుంచి తలశిల రఘురామ్, మొండితోక అరుణ్ కుమార్‌లు ఎన్నికైనట్టు తెలిపింది. తూర్పుగోదావరి నుంచి అనంత సత్య ఉదయభాస్కర్, గుంటూరు నుంచి ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, మురుగుడు హనుమంతరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు నోటిఫికేషన్‌లో ప్రకటించింది. విజయనగరం నుంచి ఇందుకూరి రఘురాజు, విశాఖ నుంచి వరుదు కల్యాణి, చెన్నుబోయిన శ్రీనివాసరావు, చిత్తూరు నుంచి కృష్ణరాఘవ జయేంద్ర భరత్, ప్రకాశం నుంచి తూమాటి మాధవరావు ఎమ్మెల్సీలుగా ఎన్నికైనట్టు నోటిఫికేషన్ ఇచ్చింది.

## వరద బాధితులను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుంది

### - మంత్రి పెద్దిరెడ్డి



చిత్తూరు (విజయభాను న్యూస్) : వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా చంద్రబాబు రాజకీయాలే చేస్తారని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చంద్రబాబు పర్యటనలో అడుగడుగునా టీడీపీ జెండాలే కనిపించాయని విమర్శించారు. తమ నాయకుడు.. సీఎం జగన్ చిత్తూరు పర్యటన నేపథ్యంలో తాము.. ఎక్కడా కూడా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయలేదని మంత్రి పెద్దిరెడ్డి అన్నారు. టీడీపీ నేతలు.. ప్రచారం కోసం మాత్రమే వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారని ఎద్దేవా చేశారు. వరదలలో నష్టపోయిన బాధితులను తమ ప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుందని మంత్రి పెద్దిరెడ్డి స్పష్టం చేశారు.

### ల్యాండ్ ఎక్విజెషన్ కు సంబంధించిన పనులను

## వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ల్యాండ్ ఎక్విజెషన్ కు సంబందించిన పనులను వేగవంతంగా పూర్తి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయం సమావేశమందిరంలో ఎ .పి.ఐ.ఐ.సి, ఆర్.అండ్ .ఆర్, ఎన్ హెచ్ -16, ఎన్.ఎ.ఓ.బి., పాడేరు గ్రీన్ క్యారిడార్, సబ్ కలెక్టర్ పాడేరు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు, ఆర్.డి.ఓ.లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సంబంధిత పనులు, రోడ్ల అభివృద్ధి పురోగతి, దీరకాలంగా పెండింగ్ లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాడేరు మండలాలలో అటవీ శాఖకు సంబందించి సమస్యలు ఉంటే అటవీ శాఖ అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరించుకోవాలని పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్ కు సూచించారు. ఎ.పి.ఐ.ఐ.సి భూములకు సంబందించి అటవీ సంబందిత సమస్యలను క్లీయరెన్స్ చేయడం, ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం, భూములు, పంటభూములు, చెట్లకు నష్టపరిహారం అందించే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.

ఎన్ హెచ్-16 సంబందించి ఆనందపురం అనకాపల్లి రోడ్ల నిర్మాణాలు ప్రాధాన్యతను గుర్తించి వేగవంతంగా

తరువాయి 2లో..

## టీడీపీ నేతలకు నిజాలు చెప్పే ధైర్యం లేదు



నెల్లూరు: టీడీపీ నేతలపై మంత్రి అనిల్ కుమార్ యాదవ్ నిప్పులు చెరిగారు. పోలవరంపై టీడీపీ నేతలు చేస్తున్న ట్రోల్స్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2018లో పోలవరం నుంచి నీటిని విడుదల చేస్తామని చెప్పిన దేవినేని ఉమా చేతులెత్తేశాడని, అతనిపై ఎందుకు ట్రోల్ చెయ్యరని ప్రశ్నించారు. పోలవరం ఎందుకు ఆలస్యం అయ్యిందో మీకు తెలియదా అని టీడీపీ నేతలను ప్రశ్నించారు. డయా ఫ్రమ్ వాల్, కాంక్రీట్ వాల్ నాణ్యత లోపం వాస్తవం కాదా అని నిలదీశారు.

పోలవరంపై నెటిజన్లు ఎవరూ ట్రోల్ చేయడం లేదని, అంతా టీడీపీ నేతలే చేస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ నేతలకు నిజాలు చెప్పే ధైర్యం లేదని, దమ్ముంటే వాస్తవాలు ట్రోల్ చేయాలని సవాల్ విసిరారు. టీడీపీ చెంచా మీడియా అసత్య కథనాలు జనం నమ్మరని స్పష్టం చేశారు. కుల గజ్జితో పసుపు మీడియా తప్పుడు రాతలు రాస్తోందని ధ్వజమెత్తారు.

అమరావతి రైతులది ఒక్క ప్రాంతానికి సంబంధించిన యాత్ర అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కాకాని గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆయన గురువారం మాట్లాడుతూ.. సమగ్రాభివృద్ధి తమ ప్రభుత్వ ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. రైతు యాత్రని రాజకీయ యాత్రగా మార్చారని,

తరువాయి 2లో..




## బస్సు -బైక్ ఢీ..వ్యక్తి మృతి..



కంచరపాలెం (విజయభాను న్యూస్) : జీవీఎంసీ అండర్ గ్రౌండ్ బ్రిడ్జి వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. ఆర్టీసీ కాంప్లెక్స్, జీవీఎంసీ కార్యాలయం సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. పల్సర్ బైక్ పై వెళుతున్న ఓ వ్యక్తిని ఏపీఎస్ ఆర్టీసీకి చెందిన విశాఖ నుంచి శ్రీకాకుళం వెళ్లే బస్సు ఢీకొనడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడని స్థానికులు తెలిపారు. మృతుడు అయ్యప్ప మాల ధారణలో ఉన్నాడన్నారు.

## బాలుడు అదృశ్యం పై ఫిర్యాదు ...



కంచరపాలెం (విజయభాను న్యూస్) : పల్నాటి కాలనీ, బర్మా క్యాంపు ప్రాంతంలో బాలుడు అదృశ్యం కావడంతో బాలుడి తాతయ్య జాగారపు అప్పారావు గురువారం కంచరపాలెం పోలీసు లకు పిర్యాదు చేసారు . ఘటనకు సంబందించి కంచరపాలెం పోలీసు లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కంచరపాలెం పల్నాటి కాలనీ, బర్మా క్యాంపు ప్రాంతానికి చెందిన బాలుడు కోటన చైతన్య ( 16 ) అక్కయ్యపాలెంలోని నర్సింహా నగర్ వద్ద షిరిడీ సాయి పబ్లిక్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు. ఇదిలా వుండగా చైతన్య బుదవారం రాత్రి సుమారు 7 గంటల సమయంలో తన స్నేహితుడి నుంచి పుస్తకాలు తీసుకోవడానికి వెళ్లి ఎంతకీ తిరిగి రాకపోవడంతో బాలుడు బంధువుల ఇళ్లల్లో వెతికిన చైతన్య ఆచూకీ లభించకపోవడంతో కంచరపాలెం పోలీసు లకు పిర్యాదు చేసారు. పిర్యాదు స్వీకరించిన కంచరపాలెం సి.ఐ కృష్ణరావు నేతృత్వంతో ఎస్. ఐ లోకేశ్ దర్యాప్తు చేపట్టారు.

## ఎయిడ్స్ నివారణకు యువత కృషి చేయాలి




గాజువాక (విజయభాను న్యూస్) : ఎయిడ్స్ నివారణకు యువత కృషి చెయ్యలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి అన్నారు. విశాఖపట్నంలోని ద్వారక నగర్ లో గల బి.వి.కె. కళాశాల ఎయిడ్స్ పై జరిగిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగిస్తూ - ఎయిడ్స్ కు మందులేదని, నివారణ ఒక్కటే మార్గమని, అందువల్ల యువత నివారణ పై దృష్టి పెట్టాలని అన్నారు. ఎయిడ్స్ నివారణకు ఎల్లప్పుడు లైసెన్స్ పొందిన బ్లడ్ బ్యాంక్ నుండి మాత్రమే రక్తాన్ని తీసుకోవాలని , డిస్పోజబుల్ సిరంజులు, సూదులను వాడాలని, తల్లి నుండి బిడ్డకు రాకుండా ప్రతి ప్రసవం ఆసుపత్రిలో జరిగేలా చూడాలని, సురక్షిత లైంగిక సంబంధాలకు గాను, వివాహానికి ముందు లైంగిక సంబంధాలు ఉండ కూడదని, వివాహానంతరం భార్యాభర్తలిద్దరూ ఒకరి కొకరు ఎనమ్మకంగా, విశ్వాసంగా కట్టుబడి ఉండాలని, వివాహేతర సంబంధాల జోలికి పోకూడదని అన్నారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహించడం జరిగింది. అనంతరం భాగ్యలక్ష్మిని కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. సమావేశంలో బి.వి.కె. డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ కళ్యాణి , బి.వి.కె. జాతీయ సేవాపతకం ప్రోగ్రాం అధికారి డాక్టర్ రత్నశేఖర్ వలంటీర్లు పాల్గొన్నారు.

## శివాలయంలో వైభవంగా రుద్రాభిషేకం



ములగాడ (విజయభాను న్యూస్) : 58వ వార్డ్ ఎదురువానిపాలెం గ్రామంలోని శివాలయంలో కార్తీక మాసం ముగిసిన సందర్భంగా వైభవంగా రుద్రాభిషేకం, హోమం, అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, టౌన్ ప్లానింగ్ చైర్మన్ గులిగిందాల లావణ్య, వార్డ్ అధ్యక్షులు గులిగిందాల కృష్ణ లు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎదురు అప్పలస్వామి, ఎదురు రాజు, తోనంగి రమణీ, శ్రీరామ్మూర్తి, చంద్రరావు, బాబి, రాము,నాగేశ్వరావు,అనేక మంది పెద్దలు, పెద్దఎత్తున ప్రజలు పాల్గున్నారు.

## ముంపునకు గురయ్యే ప్రాంతాలను సందర్శించిన జిల్లా కలెక్టర్, జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రానున్న మూడు రోజుల్లో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ. మల్లికార్జున తెలిపారు. గురువారం ఆయన జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మిశతో కలిసి 2, 5, 6, 8 జోన్లలోని పలు లోతట్టు ప్రాంతాలలో ఉన్న గెడ్డలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఐదవ జోన్ లోని ఎర్రగడ్డ ను 6వ జోన్ లోని కిమ్స్ హాస్పిటల వద్ద ఉన్న గెడ్డను ఎస్ .టిపిఎల్ వద్ద ఉన్న గెడ్డను 8వ జోన్లోని మేఘాద్రి రిజర్వాయర్ ను, 2వ జోన్ లోని లోతట్టు ప్రాంతమైన రామకృష్ణాపురం తదితర ప్రాంతాలలో పర్యటించారు. వర్షాలు అధికంగా పడే అవకాశం ఉన్నందున గెడ్డలు పొంగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎటువంటి విపత్తు ఎదురైనా ఎదుర్కొనే విధంగా అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, కొండవాలు ప్రాంతాలలోని ప్రజలను అప్రమత్తం చేసి అవసరమైతే వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని అందుకు అందుబాటులో ఉన్న కళ్యాణమండపాలును సిద్ధం చేయాలని ఆదేశించారు. మేఘాద్రి రిజర్వాయర్ లో నీటి మట్టం పూర్తిస్థాయిలో ఉన్నందున ఎగువ నుండి వచ్చే వరదల నీరు భారీ స్థాయిలో మేఘాద్రి రిజర్వాయర్ కు చేరే ప్రమాదం ఉన్నందున పరిసర ప్రాంతాలు ముంపునకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి అక్కడ ఉన్న ప్రజలను అప్రమత్తం చేసి రిజర్వాయర్ గేట్లు తెరవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి, సంబందిత జోనల్ కమిషనర్లు, పర్యవేక్షక ఇంజినీర్లు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు తదితరులు పాల్గొన్నారు.



## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్



శ్రీకాకుళం : తుఫాను ప్రభావం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించడంతో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ గురువారం పర్యటించారు. గార మండలం కొర్లాంలో బహుళ ప్రయోజన తుఫాన్ పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రంలో లభ్యంగా ఉన్నా సౌకర్యాలను తనిఖీ చేశారు. ప్రజలందరినీ అప్రమత్తం చేయాలని క్షేత్ర స్థాయి అధికారులను ఆదేశించారు. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని ఆయన సూచించారు. ఇప్పటికే ఎవరైనా వేటకు వెళ్లి ఉంటే తక్షణం తిరిగి రావలసిందిగా కోరారు. రైతులు పంటలను భద్రపరుచుకోవాలని కలెక్టర్ సూచించారు. తుఫాను ప్రభావం దృష్ట్యా పంటలను కోయరాదని ఆయన అన్నారు. 65 కిలోమీటర్ల వేగం వరకు గాలులు వీచే అవకాశం ఉందని, భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. తుఫాన్ ప్రభావం ఉండే సమయంలో బయటకు తిరిగరాదని, వరదల సమయంలో కాలువలు, నదులు, గెడ్డలు దాటే ప్రయత్నం చేయరాదని, చెరువులలో దిగవద్దని కలెక్టర్ సూచించారు. తుఫాను పరిస్థితి రీత్యా పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని, అధికారులకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని తద్వారా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించదని ఆయన చెప్పారు. పాడిపశువులను సైతం సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. క్షేత్ర స్థాయిలో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు రైతులకు తగిన సూచనలు జారీ చేయాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది పరిస్థితులకు అనుగుణంగా వైద్య సేవలు అందించుటకు సిద్ధంగా ఉండాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సరఫరాలో తుఫాన్ వల్ల తలెత్తే సమస్యలు పరిగణలోకి తీసుకొని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యుత్ స్తంభాలు కూలిపోవడం, విద్యుత్ అంతరాయం కలగడం వంటి వాటిని వెంటనే పునరుద్ధరణకు అన్ని ఏర్పాట్లు ఉండాలని ఆయన పేర్కొన్నారు. రహదారులపై చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలినప్పుడు రవాణాకు ఎటువంటి ఆటంకం లేకుండా వెనువెంటనే తొలగించుటకు అవసరమగు పనిముట్లు, యంత్రాలు సిద్ధం చేసుకోవాలని రహదారులు భవనాల శాఖను ఆదేశించారు. ఎటువంటి విపత్కర పరిస్థితి ఎదురైనా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు తుఫాను సమాచారం తెలుసుకొనుటకు, సమాచారాన్ని అందించుటకు కలెక్టర్ కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ లను సంప్రదించవచ్చని ఆయన కోరారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ కే. శ్రీనివాసులు పోలాకి మండలం డి.ఎల్ పురం ప్రాంతంలో తుఫాను పునరావాస కేంద్రాలను పరిశీలించారు. బెలమర పాలవలస సచివాలయంలో సమావేశం నిర్వహించారు. తుఫాన్ సమయంలో సచివాలయ సిబ్బంది వ్యవహరించవలసిన తీరుతెన్నులను ఆయన తెలిపారు. సచివాలయం ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆయన ఆదేశించారు.

మొదటి పేజీ తరువాయి

### పోలవరం సవరించిన అంచనాలకు

# వెంటనే ఆమోదం ఇవ్వండి

చట్టం చేయవలసిందిగా కోరుతూ 2007లో అసెంబ్లీలో తీర్మానం చేశారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ మాదిరిగానే పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ కూడా ఆమేరకు తీర్మానం చేసినట్లు చెప్పారు.

**ఆందోళనకరంగా ఆనకట్టల భద్రత...**

భారీ ఆనకట్టల జాతీయ రిజిస్టర్ ప్రకారం దేశంలో 5,745 పెద్ద ఆనకట్టలు ఉన్నాయి. అందులో 75 శాతం 20 ఏళ్ళు పైబడినవే. 100 ఏళ్ళు పైబడ్డవి 220 వరకు ఉన్నాయి. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే 170 ఏళ్ళ ధవళేశ్వరం బరాజ్, 165 ఏళ్ళ ప్రకాశం బరాజ్, 112 ఏళ్ళ తోటపల్లి బరాజ్, 101 ఏళ్ళ సిద్దాపురం ట్యాంక్ ఉన్నట్లు విజయసాయి రెడ్డి చెప్పారు. పురాతనమైన ఇలాంటి ఆనకట్టలు తెగిపోయి ప్రజల ప్రాణాలు, ఆస్తులకు ముప్పు ఏర్పడకుండా కాపాడాలంటే ఆనకట్టల భద్రతను పటిష్టం చేయడం ఎంతైనా అవసరం అన్నారు. ఆనకట్ట భద్రాతా బిల్లు ద్వారా ఆనకట్టలు సురక్షితంగా నిర్మించడం, నిర్వహణ, పర్యవేక్షణ ఆయా ఆనకట్టల యాజమాన్యాల బాధ్యత అవుతుంది. అందుకోసం ప్రతి ఆనకట్ట వద్ద భద్రతా విభాగాన్ని వారే ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.

**అంతరాష్ట్ర వివాదాల పరిష్కారానికి వేదిక..**

ఈ బిల్లు ద్వారా ఆవిర్భవించే ఆనకట్ట భద్రత జాతీయ కమిటీ నిర్దేశించే విధివిధానాలు, మార్గదర్శకాలను అనుసరించి జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ పనిచేస్తుంది. రాష్ట్రాల మధ్య నెలకొనే వివాదాలను సామరస్యంగా పరిష్కరించడంతోపాటు దేశవ్యాప్తంగా ఆనకట్టల భద్రతపై డేటా బేస్‌ను ఈ అథారిటీ నిర్వహిస్తుంటుంది. దేశంలోని 92 శాతం ఆనకట్టలు అంతరాష్ట్ర నదీపరీవాహక ప్రాంతాల్లోనే ఉన్నాయి. కాబట్టి అంతరాష్ట్ర వివాదాల పరిష్కారంలో నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ వేదికగా మారి కీలక పాత్ర నిర్వర్తిస్తుందని ఆయన చెప్పారు. ఎగువ రాష్ట్రాల దౌర్జన్యాలు, జల చౌర్యం వంటి చర్యల కారణంగా ఆంధ్రప్రదేశ్ వంటి దిగువ రాష్ట్రాల హక్కులకు తరచుగా తీవ్ర విఘాతం ఏర్పడుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో 65 శాతం ప్రజలకు వ్యవసాయమే జీవనాధారం. జల వివాదాల పరిష్కారానికి పటిష్టమైన, శక్తివంతమైన పరిష్కార యంత్రాంగం లేకపోతే ఆంధ్రప్రదేశ్ వంటి దిగువ ప్రాంతాలకు తీరని అన్యాయం జరుగుతూనే ఉంటుందని అన్నారు.

**కమిటీలో రాష్ట్రాల ప్రాతినిధ్యం పెంచాలి....**

ఈ బిల్లు ద్వారా ప్రతిపాదించిన నేషనల్ కమిటీ ఆన్ డామ్ సేఫ్టీలో రాష్ట్రాలకు కల్పించిన ప్రాతినిధ్యం అరకొరగా ఉంది. 29 రాష్ట్రాలకు కేవలం ఏడుగురు సభ్యులు మాత్రమే కమిటీలో ఉంటారు. రొటేషన్ ప్రాతిపదికపై రాష్ట్రాలకు ప్రాతినిధ్యం ఉంటుందని బిల్లులో చెబుతున్నారు. ఇది ఏమాత్రం సమంజసం కాదు. దీని వలన రాష్ట్రాల ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలుగుతుంది. కాబట్టి కమిటీలో రాష్ట్రాల ప్రతినిధుల సంఖ్యను మరింత పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**ఏపీలో 31 ఆనకట్టలను పునరుద్ధరించాలి...**

రాష్ట్రంలోని చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, గుండ్లకమ్మ రిజర్వాయర్, పంపా, పాడేరు, గోదావరి బరాజ్, మిడ్ పెన్నార్ (ఒకటో దశ), సోమశిల, శ్రీశైలం, వెలుగోడుతోపాటు మొత్తం 31 డ్యాంలను కేంద్ర ప్రభుత్వం డ్రిప్ పథకం కింద చేపట్టి 776 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంపించిన ప్రతిపాదనలను పరిగణలోకి తీసుకుని డ్రిప్ రెండు, మూడవ దశల కింద చేపట్టాలని ఆయన జలశక్తి మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## టీడీపీ నేతలకు నిజాలు చెప్పే ధైర్యం లేదు

అమరావతి రైతులను అడ్డు పెట్టుకొని టీడీపీ యాత్ర చేస్తోందని మండిపడ్డారు. పాదయాత్రలు చేసేవారు న్యాయస్థానం ఆదేశాలు పాటించాలన్నారు. కావాలని ఉద్రిక్తలు సృష్టించడం సరికాదన్నారు. కోర్టు ఆదేశాలు, పోలీసుల ఆంక్షలు తుంగలో తొక్కి పాదయాత్రలా అని ప్రశ్నించారు. అమరావతి యాత్రల్లో శనిలా సోమిరెడ్డి ప్రవేశించాడని, అందుకే వాళ్ళకి కష్టాలు ప్రారంభం అయ్యాయని దుయ్యబట్టారు. సోమిరెడ్డి చేతకాని తనాన్ని కప్పి పుచ్చుకునేందుకు అసత్య ఆరోపణలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము వసతి కల్పించకుండా అడ్డుకొన్నట్టు ఆధారాలుంటే చూపాలని డిమాండ్ చేశారు.

## ల్యాండ్ ఎక్విజెషన్ కు సంబంధించిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

పనులను పూర్తి చేయాలన్నారు. నక్కపల్లి ఎల్.ఎ రీ వెరిపికేషన్ చేసి ప్రభుత్వ, జిరాయితీ భూముల వివరాలను తనిఖీలను చేయాలన్నారు. ఎన్.ఎ.ఓ.బి , ఆర్.అండ్.ఆర్ ప్యాకేజ్ కు సంబందించి రెవెన్యూ రికార్డుల లో ఉన్న ఆధారాలు ప్రకారం ప్రభుత్వ భూమి కాకుండా రైతు జిరాయితీ అయితే పేమెంట్ చేయాలన్నారు. జెట్టీ నిర్మాణాలకు సంబందించి మత్స్యశాఖ జెడి తో మాట్లాడి సమస్యను పరిష్కరించాల్సిందిగా అనకాపల్లి ఆర్.డి.ఓ.సీతారామారావు ను అదేశించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం .వేణుగోపాలరెడ్డి, డి.ఆర్. ఒ శ్రీనివాసమూర్తి, ఎన్.హెచ్-16, ఎ.పి.ఐ.ఐ.సి, ఎన్.ఎ.ఓ.బి, కె.ఆర్.ఆర్.సి , ఎఫ్.ఎస్.ఓ, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు, తదితర శాఖల అధికారులు హాజరైయారు.

## వాయుగుండంగా బలపడనున్న అల్పపీడనం



ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు పడనున్నాయి. మధ్య అండమాన్ సముద్రం, దానికి ఆనుకుని ఉన్న ప్రాంతాల మీదుగా అల్పపీడనం, ఉపరితల ఆవర్తనం విస్తరించాయి. అల్ప పీడనం పశ్చిమ వాయువ్య దిశలో ప్రయాణించి గురువారం నాటికి వాయుగుండంగా బలపడుతుందని భారత వాతావరణ శాఖ బుధవారం తెలిపింది. తదుపరి 24 గంటల్లో మధ్య బంగాళాఖాతంలో జవాద్ తుపానుగా మారుతుందని, అనంతరం వాయువ్య దిశలో ప్రయాణిస్తూ మరింత బలపడి 4వ తేదీ నాటికి ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరానికి చేరుకుంటుందని వివరించింది. దీనివల్ల ఉత్తర కోస్తాలో గురువారం ఒకట్రెండు చోట్ల తేలికపాటి వర్షం, శుక్రవారం మోస్తరు నుంచి ఉరుములతో కూడిన జల్లులు, పలుచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

దక్షిణ కోస్తా, రాయలసీమల్లో రెండు రోజులపాటు ఒకటి రెండుచోట్ల తేలికపాటి జల్లులు పడతాయని తెలిపింది. కాగా, 3, 4 తేదీల్లో తీరం వెంబడి గంటకు 80 నుంచి 90 కి.మీ., గరిష్టంగా 100 కి.మీ. వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని విశాఖలోని తుపాను హెచ్చరికల కేంద్రం అధికారులు తెలిపారు.

## జావద్ తుపాన్ ఎఫెక్ట్ : 95 రైళ్లు రద్దు

భువనేశ్వర్: జావద్ తుపాను ఎఫెక్ట్ కారణంగా తూర్పు కోస్తా రైల్వే అప్రమత్తం అయింది. గురువారం నుంచి మూడు రోజుల పాటు పలు రైళ్ల రాకపోకలను రద్దు చేస్తున్నట్లు తూర్పు కోస్తా రైల్వే ప్రకటించింది. ఈ మేరకు మొత్తం 95 రైళ్లను రద్దు చేసింది.

గురువారం రద్దు చేసిన రైళ్లు..

సిల్చార్ త్రివేండ్రం సెంట్రల్, త్రివేండ్రం శాలీమార్, బెంగుళూరు కంటోన్మెంట్- గౌహతి, అహ్మదాబాద్-పూరి ఎక్స్‌ప్రెస్, కన్యాకుమారి- దిబ్రుఘర్

శుక్రవారం రద్దు చేసిన రైళ్లు

పూరి- గుణుపూర్, భువనేశ్వర్-రామేశ్వరం, హౌరా-సికింద్రాబాద్ పలకనామ ఎక్స్‌ప్రెస్, పూరి-యశ్వంత్‌పూర్ గరీబ్ రథ్, హౌరా-యశ్వంత్ పూర్-దురంతో, భువనేశ్వర్-ముంబై కోణార్క్ ఎక్స్ ప్రెస్, పురిలీయా-విల్లుపురం ఎక్స్ ప్రెస్, పురీ-తిరుపతి, హౌరా-హైదరాబాద్ -ఈస్ట్ కోస్ట్, హౌరా-చెన్నై కోరమండల్, హౌరా-మైసూర్ వీక్లీ, సంత్రాగాచ్చి-చెన్నై, విశాఖపట్నం హౌరా ఎక్స్ ప్రెస్, హౌరా-యశ్వంత్ పూర్, హౌరా-చెన్నై మెయిల్, పాట్నా-ఎర్నాకులం ఎక్స్ ప్రెస్, రాయగఢ్-గుంటూరు ఎక్స్ ప్రెస్, సంబల్ పూర్-నాందేడ్ ఎక్స్ ప్రెస్, కొర్బా-విశాఖ.

ధన్ బాద్-అలిప్పీ, టాటా-యశ్వంత్ పూర్, పూరీ-అహ్మదాబాద్, భువనేశ్వర్-జగదల్పూర్, చెన్నై సెంట్రల్-హౌరా, హైదరాబాద్-హౌరా, చెన్నై-భువనేశ్వర్, 1226 యశ్వంత్ పూర్-హౌరా-దూరంతో, సికింద్రాబాద్-హౌరా-ఫలక్ నుమా, తిరుపతి-పూరీ, యశ్వంత్ పూర్-హౌరా, సికింద్రాబాద్-భువనేశ్వర్-విశాఖ ఎక్స్‌ప్రెస్, చెన్నై-హౌరా, వాస్కో-హౌరా, తిరుచురాపల్లి-హౌరా, బెంగళూర్-భువనేశ్వర్, ముంబై-భువనేశ్వర్, విశాఖ-కొర్బా, విశాఖ-రాయగఢ్, గుంటూరు-రాయగఢ్, జగడల్ పూర్-భువనేశ్వర్, జునాఘర్ రోడ్-భువనేశ్వర్ రైళ్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

## సమత కళాశాలలో
# నేషనల్ పొల్యూషన్ కంట్రోల్ డే సందర్భంగా ర్యాలీ




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నేషనల్ పొల్యూషన్ కంట్రోల్ డే సందర్భంగా సమత కళాశాల ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో పొల్యూషన్ కంట్రోల్ గురించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్.ఎస్. విజయ రవీంద్ర మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం మానవ జాతి మనుగడకే ముప్పు అని 0, కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని రక్షించాలని, తెలియజేశారు. డైరెక్టర్ డాక్టర్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మొక్కలు నాటుతూ పర్యావరణాన్ని కాలుష్య బారి నుంచి రక్షించ వలసిన బాధ్యత విద్యార్థులకు ఉందని తెలియజేశారు. అనంతరం సమత కళాశాల నుండి రైతు బజార్ మీదుగా ఎం.వి.పి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. విజయ రవీంద్ర, మరియు కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి.శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ జి.శ్రీనివాస్, డాక్టర్ బి. రాజేష్ కుమార్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా
# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీ

భీమునిపట్నం(విజయభాను న్యూస్) : జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ బి వి శ్రీనివాసరావు ఆధ్వర్యం లో జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా స్థానిక పురవీధులలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ చే ర్యాలీ ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు కాలుష్యం పై వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లు పి వేణు గోపాల్, కె.ప్రసాద రావు, కె.సూరి బాబు,వి. హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



# కపిళేశ్వరానందగిరి స్వామీజీ పాదయాత్ర



గాజువాక (విజయభాను న్యూస్) : త్రిపుర శ్రీ బాలత్రిపురాసుందరి పీఠాధిపతులు శ్రీ కపిళేశ్వరానందగిరి స్వామి గ్రామదేవతల ఆరాధన పాదయాత్ర ప్రముఖ చిన్నపిల్లల డాక్టర్ గొర్లె సత్యనారాయణ ఆద్వర్యంలో వార్డు అధ్యక్షులు ప్రసాద్ శర్మ పర్యవేక్షణ లో గురువారం బిసి రోడ్డు రాంనగర్ సింహగిరికోలనీ కన్యకా పరమేశ్వరి ఆలయం దుర్గాదేవి ఆలయ పరిసర ప్రాంతాలలో పాదయాత్ర కొనసాగింది. తొలుత శివాలయంలో పూజలు నిర్వహించారు. దర్మాన్ని రక్షించుకోవలసిన భాద్యత ప్రతి హిందూ బందువు పైన వుందని అన్నారు. భక్తులకు ప్రవచనాలు తెలిపారు. కార్యక్రమంలో కే.ఎన్.ఆర్ పౌండేషన్ చైర్మన్ కరణంరెడ్డి నరసింగరావు,వార్డు ప్రదానకార్యదర్శి సూరిబాబు మూలయ్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బిఈడి ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహణ



పాఠశాలలో ప్రాక్టికల్స్‌ను పర్యవేక్షిస్తున్న అధికారులు

ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : ఆంధ్రవిశ్వ విద్యాలయం దూర విద్య కేంద్రం పరిధిలోని బిఈడి ప్రాక్టికల్ పరీక్షలు గురువారం నిర్వహించారు. బిఈడి కోర్సును అభ్యశిస్తున్న వారికి నగరంలోని కె.డి.పి.ఎం ఉన్నత పాఠశాలకు తీసుకువెళ్లి అక్కడ ప్రాక్టికల్స్ నిర్వహించారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ప్రాక్టికల్స్ జరిపారు. పరీక్షల నిర్వహణ విద్యా విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమంలో ఐఏఎస్ఇ ఆచార్యులు డాక్టర్ డి.నాగ రాజకుమారి, కె.డి.పి.ఎం పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం.తిరుమల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత
# యువత అభివృద్ధికి నైపుణ్యాలు

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : భీమిలి మండలం దాకమర్రి రఘు ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ కళాశాల లో ఏ పి ఎస్ ఎస్ ది సి ఎన్ ఎస్ డి సి మరియు కాలేజీ సహకారంతో మహిళా సాధికారత యువత అభివృద్ధి కి నైపుణ్యాలు అనే అంశంపై విద్యార్థులను ఉద్దేశించి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ హెచ్ పురుషోత్తం మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థతుల్లో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు పెంపొందిచుటకు నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు జాతీయ నై పుణ్యాభివృద్ధి సంస్థ ఎన్నో కార్యక్రమములు, వర్క్ షాప్ లు నిర్వహిస్తున్నది ఇందులో ప్రతి విద్యార్థి పాల్గొని వారి యొక్క నైపుణ్యాలు మెరుగుపర్చుకోవాలని తెలిపారు. కాలేజీ ప్రిన్సి పాల్ సత్య నారాయ ణ మాట్లాడుతూ నైపణ్యాలు ఉంటేనే ఉద్యోగాలు పొంద వచ్చని అన్నారు. .ఈ కార్యక్రమం లో కాలేజి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్ ,మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ విజయ కుమార్, వివిధ విభాగాదిపతులు సుమారు మూడు వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డుపై గొయ్యిలు పూడ్చివేత



గొయ్యిలను పూడ్చివేయిస్తున్న దృశ్యం

గొలుగొండ (విజయభాను న్యూస్) : గొలుగొండ మండలం కసిమి పంచాయతీ ఆర్అండ్‌బి రోడ్డుపై ప్రమాదానికి కారణమౌతున్న గొయ్యిలను కసిమి వైసిపి నాయకులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూడ్చివేయించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గోవింద, చిన్న పాల్గొన్నారు.

## మార్కెటింగ్ కమిటీ చైర్మన్ దాట్ల పెదబాబును పరామర్శించిన మంత్రి అవంతి

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : ఇటీవల అనారోగ్యానికి గురైన జిల్లా మార్కెటింగ్ కమిటీ చైర్మన్ దాట్ల పెదబాబును రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పరామర్శించారు. మజ్జివలస గ్రామంలోని ఆయన స్వగృహానికి మంత్రి వెళ్లారు. వైద్యుల సూచనలు పాటించాలని, ఆరోగ్యంగా ఉండాలని ఈసందర్భంగా మంత్రి పెదబాబుకు సూచించారు. మంత్రితోపాటు భీమిలీ నియోజకవర్గ ఇంచార్జి ముత్తంశెట్టి మహేశ్, మండల వైస్ ఎం .పి.పి.బోని.బంగారునాయుడు చెల్లూరి.పైడప్పడు, కాళ్ళ.నగేష్ కుమార్ వై సీపీ నాయకులు ఉన్నారు.

## అభం శుభం తెలియని వయస్సులో
### హెచ్ఐవీ మహమ్మారి తో పోరాడుతున్న చిన్నారులకు అన్ని విధాలా అండగా ఉంటాను
### జివియంసి 32 వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు హామీ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : అభం శుభం తెలియని వయస్సులో హెచ్ ఐ వీ మహమ్మారి తో పోరాడుతున్న చిన్నారులకు అన్నివిధాలా అండగా ఉంటానని జీవీఎంసీ 32 వ వార్డు కార్పొరేటర్ కందులనాగరాజు హామీ ఇచ్చారు. గురువారం తన కార్యాలయంలో హెచ్ఐవీ సోకిన చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తల్లితండ్రులు దూరమైన చిన్నారులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి మనిషిమీద ఉందన్నారు.కొన్ని స్వచ్ఛంద సంస్థలు చేరదీస్తున్నాయని ప్రభుత్వాలు కూడా తగిన సహాయం చేస్తున్నాయన్నారు. హెచ్ఐవీ మహమ్మారి తో పోరాడుతున్న చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు అవసరమైన వైద్యం, మందులకయ్యే ఖర్చుల కోసం తాను తగిన సహాయం అందచేస్తానని ప్రకటించారు. ఎయిడ్స్ మహమ్మారి సోకిన చిన్నారుల పట్ల అనుచితంగా ప్రవర్తించడం సరి కాదన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్.సుబ్బలక్ష్మి, దినేష్,దేవి, ధనలక్ష్మి, రేవతీదేవి తదితరులు పాల్గొన్నారు.

## 70వ వార్డు టీవీఎన్ కాలనీ లో పర్యటించిన
# వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు



గాజువాక (విజయభాను న్యూస్) : టీవీఎన్ కాలనీలో జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, వార్డు కార్పొరేటర్ చందు గురువారం పర్యటించారు. సానిటేషన్,వాటర్ సప్లై స్ట్రీట్ లైటింగ్ నిర్వహణ ఎలా ఉందని ప్రజలను అడిగి తెలుసుకున్నారు.పందుల బెడద అధికంగా ఉందని,యూజీడీ గోతుల వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు కార్పొరేటర్ దృష్టి కి తీసుకెళ్లారు. పందుల నివారణకు చర్యలు తీసుకుంటామని,యూజీడీ ప్రాజెక్టు పనులు త్వరలోనే మొదలవుతాయని చందు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వార్డు వైసీపీ కార్యదర్శి సూరిబాబు,గౌరునాయుడు,శ్రీను,గోపి మరియు జీవీఎంసీ సిబ్బంది కృష్ణ, శేఖర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అరకు పార్లమెంట్ పరిధిలో ఉన్నటువంటి సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్,
## ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ లో పెండింగ్ లో ఉన్న బకాయిలను తక్షణమే చెల్లించాలి




పాడేరు (విజయభాను న్యూస్) : ఐటిడిఎ అధికారికి వినతి పత్రం అందించటం జరిగింది.ఈ సందర్బంగా తామర్ల సత్యనారాయణ టి ఎన్ ఎస్ ఎఫ్ అరకు పార్లమెంట్ అధ్యక్షులు మాట్లాడుతూ....

1. అరకు పార్లమెంట్ పరిధి లోని లోని సంక్షేమ హాస్టల్స్ లో 2021 ఏప్రిల్ నెల నుండి హాస్టల్స్ కు ఇవ్వవలసిన బకాయిలను తక్షణమే మంజూరు చేయాలి. 2. సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలి. 3. సంక్షేమ హాస్టల్స్ కు ఇవ్వవలసిన బకాయి లు ఇవ్వక పోవడం వలన సంక్షేమ హాస్టళ్లలో పనిచేసే వార్డెన్లు సొంత నిధులతో హాస్టల్ మెయింటెనెన్స్ చేయడం వలన అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకునేటువంటి పరిస్థితుల్లో ఉన్న వార్డెన్ లను తక్షణమే నిధులిచ్చి ఆదుకోవాలి. 4. సంక్షేమ హాస్టల్స్ లో ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనార్టీ విద్యార్థులకు తక్షణమే కాస్మొటిక్ ఛార్జీలు విడుదల చేయాలి.5. ప్రస్తుత సీజన్లో శీతాకాలం చలి ఎక్కువగా ఉన్న కారణంగా విద్యార్థులకు ప్రభుత్వం దుప్పట్లను ఉచితంగా పంపిణీ చేయాలి.. 6. సంక్షేమ హాస్టల్స్ లో అతిసార వంటి వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలి.7. ఏజెన్సీ ప్రాంతంలో డెంగ్యూ విష జ్వరాల వ్యాప్తి ఎక్కువగా ఉన్న తరుణంలో విద్యార్థులకు దోమతెరలు పంపిణీ చేయాలి అని పాడేరు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి కార్యలయం లో రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది,

ఈ కార్యక్రమంలో...

అంగనైని గంగాధర్ నాయుడు టీఎన్ఎస్ఎఫ్ అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు, జర్సింగి నాని టీఎన్ఎస్ఎఫ్ అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి , శివాజి, నిఖిల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## లండోడి అప్పన్న పార్థీవ దేహానికి ఘన నివాళి అర్పించి
# కుటుంబ సభ్యులను పరామర్శించిన
## మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు (విజయభాను న్యూస్) : వి.మాడుగుల మండలం సుజనా కోట గ్రామానికి చెందిన లోండోడి అప్పన్న మాష్టర్ అయప్ప మాల వేసుకుని మొక్కు తీర్చుకోవడానికి శబరి వెళ్లి తిరిగి వస్తుండగా గుండె పోటు తో సుజనా కోట గ్రామానికి చెందిన లోండడి అప్పన్న సబరిలో మరణించగా పార్థీవ దేహాని వి.మాడుగుల మండలం కాశీ పురం గ్రామానికి తీసుకు వచ్చారు విషయం తెలుసుకున్నా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ గ్రామానికి చేరుకుని అప్పన్న మాష్టర్ పార్థీవ దేహాన్నికి ఘన నివాళి అర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఒదర్శరు ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు అయితే ఉద్యోగ రీత్యా లోండడి అప్పన్న వి మాడుగుల మండలము కాశి పురం గ్రామంలో నివాసం ఉంటున్నారు అయితే లోండోడి అప్పన్న మాష్టర్ పెద బయలు ఎంపిడిఓ లోండోడి పూర్ణయ్య స్వయానా అన్నయ్య మాజీ మంత్రి వెంట దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,పలసి శశి భూషణ్ నాయుడు,త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు,





# విజయభాను సంపాదకీయం

## సంస్కృతానికి అగ్రాసనం

కాకతీయ రాజుల్లో గణపతిదేవుడి తర్వాత కుతుబ్‌షాహీ కాలంలో కొంత కాలం మాత్రమే ఆంధ్ర ప్రాంతాలు ఏకఛత్రాధిపత్యం కింద ఉన్నాయి. ఆంధ్రభాషను మాట్లాడే ప్రజలందరినీ ఏకఛత్రం కిందకు తెచ్చిన మొదటి వారు కాకతీయులే. ఈ కాలంలోనే ఓరుగల్లుకు ఆంధ్రనగరి అని పేరు వచ్చింది.

కాకతీయులు ఆంధ్రప్రాంతాలను పాలిస్తూ ఆంధ్రాబిమానం కలిగి ఉన్నవారు సంస్కృత భాషను అభిమానించి, సంస్కృత భాషలో శాసనాలను వేయించారు. అప్పటికి ఉత్తరభారతం తురుష్కుల చేత ఆక్రమించబడింది. సంస్కృత సాహిత్యాన్ని ఆదరించేవారు కరువైనారు. అప్పుడు సంస్కృత భాష దక్షిణ దేశానికి వలస వచ్చింది. ఎందరో సంస్కృత కవి పండితులు దక్షిణ దేశ రాజులను ఆశ్రయిం చారు. అట్లా ఆదరించిన ప్రభువుల్లో కాకతీయులు అగ్రభాగాన కలరు. అగస్త్యుడు అనే గొప్ప సంస్కృత పం డితుడు ఓరుగల్లు అనే నగరం బయట పెద్ద ఆశ్రమాన్ని నిర్మించుకున్నాడు. అతని వద్ద ఎంతో మంది సంస్కృత విద్యార్థులు విద్యలను అభ్యసించేవారు.

అగస్త్యుడు స్వయంగా 74 సంస్కృత గ్రంథాలు రచించాడు. అతని కొడుకు నరసింహరుషి 'సిద్ధోద్వాహము' అనే సంస్కృత లఘు కావ్యాన్ని ఓరుగల్లు గుట్టపై, శిలలపై లిఖింపచేశాడు. 1968లో ఇది పుస్తకంగా వచ్చింది. అగస్త్యుని మేనల్లుడు విశ్వనాథుడు గొప్ప పండితుడు. విద్యానాథుడు అనే మరో పండితుడు 'ప్రతాపరుద్ర యశోభూషణ' అనే అలంకార శాస్త్ర గ్రంథాన్ని రచించాడు. ఈ గ్రంథంలో ఉదాహరణలుగా ప్రతాపరుద్రుని శౌర్యపరాక్రమాలను వర్ణించే పద్యాలు ఉన్నాయి. మొట్టమొదటి సారిగా లక్షణ గ్రంథాల్లో కృతి భర్త రాజును గూర్చి ఉదాహరణ శ్లోకాలుండటం ఇదే మొదలు. మొదటి రుద్రదేవుడు సంస్కృతంలో 'నీతిశాస్త్ర ముక్తావళి'అనే గ్రంథాన్ని రచించాడు. రెండో ప్రతాపరుద్రుడు కూడా కవి. అతడు రుద్రదేవుడు అనే పేరుతో 'యయాతి చరిత్ర' అనే సంస్కృత నాటకాన్ని రచించాడు. ఇది ప్రసిద్ధ నాటకం. తెలుగులో భాస్కర కవి రచించిన రామాయణంలో కొన్ని భాగాలు రుద్రదేవుడు రచించాడు. ప్రతాపరుద్రుడే రుద్రదేవుడనే పేరుతో రచించాడని అంటారు. ఓరుగల్లుకు చెందిన గంగాదేవి బుక్కరాయల కుమారుడు కంపరాయలను వివాహం చేసుకొని అతడు మధురానగరాన్ని జయించిన ఇతివృత్తాన్ని తీసుకొని 'మధురా విజయం' అనే కావ్యాన్ని రచించింది. ఆమె అగస్త్యుని మేనల్లుడు విశ్వనాథుడు తనకు విద్యాగురువని పేర్కొన్నది. సంస్కృతంలో మహాకావ్యాన్ని రచించిన మొట్టమొదటి కవయిత్రి గంగాదేవి. ఈ కావ్యం క్రీ.శ. 1371-74 మధ్య (మధురా) విజయం రాయబడింది. ఆ తర్వాత రఘునాథ రాయల ఆస్థానంలో కవయిత్రులు సంస్కృత కావ్యాలు రాశారు.

మొత్తం సంస్కృత సాహిత్యంలోనే కావ్యరచన చేసిన మొట్టమొదటి కవయిత్రి ఓరుగల్లు వాసియైన గంగాదేవియే. గణపతిదేవుడి దగ్గర గురువుగా ఉన్న శివదేవయ్య 'పురుషార్థసారము', 'నీతిసారము', 'శివదేవధీమణి' అనే సంస్కృత గ్రంథాలను రచించాడు. తిక్కన సోమయాజి గణపతిదేవుడి ఆస్థానానికి వచ్చినప్పుడు శివదేవయ్యను చూసి.. 'ఈతడీశ్వరుడు గాని మనుజమాత్రుడు గాదు' అని ప్రస్తుతించాడు.

ఈ విధంగా ఎంతో సంస్కృత సాహిత్యం కాకతీయుల కాలంలో సృష్టించబడింది. స్వయంగా రాజులే సంస్కృత గ్రంథాలు రచించారు. ఈ విధంగా మీద కవయిత్రి రచించిన మహాకావ్యం రావడము, అనేకమంది సంస్కృత పండితులు కావ్యాలు, శాస్త్రగ్రంథాలు రచించటం తెలంగాణ గడ్డకే గర్వకారణం.

మొట్టమొదటి సారిగా లక్షణ గ్రంథాల్లో కృతి భర్త రాజును గూర్చి ఉదాహరణ శ్లోకాలుండటం ఇదే మొదలు. మొదటి రుద్రదేవుడు సంస్కృతంలో 'నీతిశాస్త్ర ముక్తావళి'అనే గ్రంథాన్ని రచించాడు.

## 'జావేద్' తుఫాన్ పొంచి వున్నందున నగర ప్రజలందరూ అప్రమత్తంగా ఉండండి

### - నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : "జావేద్" తుఫాన్ కారణంగా లోతట్టు ప్రాంత ప్రజలు, నగరవాసులందరూ అప్రమత్తంగా ఉండాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. కొండవాలు ప్రాంత ప్రజలు, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు ఎదురైన యెడల టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0009 లేదా 0891 -2869106కు తెలియపరచాలని కోరారు. జివిఎంసి అధికారులు, సిబ్బంది నగరంలో ఉండి ఎటువంటి విపత్తులైనను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, అవసరమైతే ముందస్తు చర్యగా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ముంపు ప్రాంత ప్రజలు, కొండవాలు ప్రాంత ప్రజలను కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులు, సిబ్బంది ఆదేశించారు. ఇప్పటికే అధికారు లను అప్రమత్తం చేశామని తెలిపారు. నగరంలో పెను గాలులు వీచే అవకాశం ఉన్నందున చెట్ల కింద ఎవరూ ఉండరాదని, గెడ్డలు, కాలువలు, లోతట్టు ప్రాంతాలు వరద సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## తుఫాన్ ముప్పుపై అప్రమత్తత అవసరం

### - రైవాడ జలాశయం పరిశీలించిన ఆర్డీవో సీతారామారావు



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) :
జవాద్ తుఫాను ఉత్తరాంధ్ర జిల్లాలకు పొంచి ఉన్న కారణంగా అనకాపల్లి డివిజన్ పరిధిలోని మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్డిఓ జే. సీతారామారావు తెలిపారు. ముందస్తు చర్యల్లో భాగంగా గురువారం ఆయన రైవాడ జలాశయం పరిశీలించారు. తుఫాన్ ప్రభావం జిల్లాపై అధికంగా ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. తుపాను దృష్ట్యా అధికార యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రతి మండల కేంద్రంలో తుఫాన్ కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇరిగేషన్ పోలీసు రెవెన్యూ యంత్రాంగం మూడు రోజుల పాటు సెలవులు రద్దు చేసుకొని తుఫాన్ ప్రభావిత ప్రాంతాలు గుర్తించి జలాశయం నీరు విడుదల చేసే అవకాశం ఉన్నందున దిగువ ప్రాంత గ్రామాలను అప్రమత్తంగా ఉండేలా తెలియజేయాలని ఆయన అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె. రమేష్ బాబు, రైవాడ జలాశయం డిఈఈ బి. మాదవి, ఎస్ఐ పి. సింహాచలం, ఏఈ సత్య నాయుడు,గణపతి, కార్తీక్, అరుణ తదితరులు ఉన్నారు.

## సీఎంను కలిసిన పాణ్యం ఎమ్మెల్యే.. కుమారుడి వివాహానికి ఆహ్వానం



కర్నూలు(రాజ్‌విహార్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి తన భార్య కాటసాని ఉమామహేశ్వరమ్మ, కుమారుడు కాటసాని శివ నరసింహారెడ్డితో పాటు కలిశారు. బుధవారం ఆయన క్యాంపు కార్యాయంలో కలిసి ఈ నెల 22వ తేదీన కర్నూలులోని పంచలింగాల సమీపంలోని మాంటీస్సొరి పాఠశాల ఆవరణలో జరిగే తమ కుమారుడు శివ నరసింహారెడ్డి వివాహానికి హాజరు కావాలని పెళ్లి పత్రికను అందించారు.

## కవి సమయం

### భూతల స్వర్గం

వీడొక్కడు- వాడొక్కడు
అతనొక్కడు - ఆమొక్కటి
అల్లాడొక్కడు ఈ పంచ భూతాలతో,
ఒక్కొక్కరించె ఆడించుచున్నాడు
అద్భుత లీలలు ఇంకొక్కడు వాడే;
ఆ, భగవంతుడొక్కడే.
ఏదో పోటు పొడ్సినట్లు ప్రొద్దునే
తయారవుతాడు సూర్యుడొక్కడు
వీడికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజూ
తన చుట్టూ తాను తిరుగుతూ;
సూర్యుని చుట్టూ తిరుగుతుంది
పిచ్చి తల్లి భూమి ఒక్కటి
దీనికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజూ ...'వీడొక్కడు'
ఈ చల్లని రేయిలో - నులి వెచ్చని హాయిలే
అంటూ; రాత్రి అయ్యేసరికి సోగ్గాడులా
చక్కని చుక్కలతో రాసలీలలకై;
ఆకాశ పరుపుపై తయారౌతుంటాడు చంద్రుడొక్కడు
వీడికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజు
వీడిలానే భూతలంపై జనులు-జనాభాన్ని
అధికం చేస్తున్నారు.
రాత్రంటూ, లేకుంటే-కాకుంటే;
జనాభా తగ్గుముఖమైయ్యేదేమో!
భూమిని-భూతల స్వర్గం ఎంతగానో చేశాడు
చేస్తునే ఉన్నాడు మనిషి
ఐనా! - కాని ఆ, భగవంతుడు అడ్డు తగులుతున్నాడు
ఆ, స్వర్గ సుఃఖం అనుభవించకుండానే
మద్యంతరములోనే- ఆ, మనిషిని మాయ చేస్తున్నాడు
నన్ను మాయ చేస్తే- నా వారసులెందరో!
పుడుతునే ఉంటారు - నా ఉనికిని పురోగతిని చేస్తారు ...'వీడొక్కడు'
చంద్రుడున్న ఆకాశాన్నే అమావాస్య చీకటి చేస్తాడు
మనిషున్న భూమిని అమావాస్య చీకటి చేయడం
ఓ లెక్క!... ఆ, భగవంతునికి
వానగాడ్నో... గాలి గాడ్నో పంపించి
భూతల స్వర్గాన్ని - బుగ్గిపాటు చేస్తాడు
మా స్వర్గంకు మించే స్వర్గం ఇంకొకటి
ఉండకూడదని ఆ, భగవంతుడు మనిషై;
ఆడే తోళ్ల బొమ్మలాట
తన ఉనికిని- ఆపుకోలేకున్నాడు మనిషి
భూతల స్వర్గం చెయ్యకుండా ఉండేదుకై;
పగలు - రాత్రి
చావూ - పుట్టుకలు
మనిషై ఏర్పర్చాడు ఆ, భగవంతుడు ...'వీడొక్కక్కడు'

... కవితా రచన
యల్.సిద్ధు

## పంచాంగం

మాసం : కార్తీక; తిథి: చతుర్దశి సా.4.09; విశాఖ మ. 1.30; వ.సా.5.14 ల 6.43.

శుక్రవారం 03-12-2021

a **మేషం** : చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. b **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. C **మిథునం** : ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. d **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికం e **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. f **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. g **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కు కుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం.

## అయ్యప్ప చింతనతో...

## సంకీర్తన



### అయ్యప్ప ఎవరు..!

హరిహర సుతుడుగా అయ్యప్ప అవతరించినట్టు చరిత్ర చెపు తుంది. అయితే ఒకప్పటి కాలానికి వెడితే, విష్ణువుని ఆరాధించే వారిని వైష్ణవులని, శివుణ్ణి ఆరాధించేవారిని శైవులని, బ్రహ్మని ఆరాధించే వారంతా బ్రాహ్మణులని వర్గీకరణ జరిగింది. అయితే శృష్టిస్థితిలయ కారకులుగా రూపుదిద్దుకున్న ఆ పరమేశ్వరుని రూపాన్ని , భగవంతుడు ఒక్కడే అనే నిజాన్ని విస్మరించి, ఈ త్రిమూర్తులలో ఎవరు ఎక్కువ అనే తత్వం ఈ మూడు వర్గా ల్లోనూ తలెత్తింది. విష్ణువే ఎక్కువ అని వైష్ణవులు, శివుడే ఎక్కువ అని శైవులు వాదించుకోవడం మొదలు పెట్టి, హత్యలు చేసు కునే స్థితికి చేరుకున్నారు. బ్రాహ్మ ణులు ఇద్దరి మధ్య మీమాంశలో పడి కొందరు వైష్ణవుల్లోను, అత్యధిక శాతం శైవుల్లోను కలిసి పోయారు. శైవుల మధ్య వైష్ణవుల మధ్య విపరీతంగా పెరిగిపోయిన విబేధాల వల్ల రక్తపాతం జరుగుతూ వుండేది. హిందూ సమాజం అస్తవ్యస్థంగా మారింది. చివరికి విష్ణ భక్తులు పెట్టు కునే నామాలు కూడా శైవులు నాకి అవ మానించేవారు. ఆ కోపావేశంలో శైవుల్ని హత్యచేయడానికి విషం కలిపిన నిలువునామాలు పెట్టుకునేవారు. వీరి నామాలు నాకిన శైవులు విషప్రభావంతో మరణించేవారు. ఎవరికి వారు మా మతం గొప్పదంటే, మా మతం గొప్పది అంటూ ఆధిపత్యపోరు నిరంతరం సాగిస్తూవుండటంతో సమాజంలో అశాంతి ప్రబలి పోయింది. సాధారణ ప్రజానీకం కూడా ఎవరు ఏమీటో తెలియని వాతావరణంలో కుమ్ములాటలకి దిగడం పరిపాటిగా మారింది. చివరికి రాజవంశాల్లో కూడా ఇదమిద్ధంగా సరైన అవగాహన లోపించడంతో రారాజులు, మహారాజులు కూడా ఈ విషయంలో నిర్లిప్తధోరణి పాటించారు. సమైక్యతకి కొందరు ప్రయత్నించినా ఫలితం అంతగా కనిపించలేదు. ఇంతటి అస్థిర పరిస్థితిని అదుపుచేసి, సుస్థిర సమాజస్థాపనకోసం హరిహరులు ఒక్కరే అని చేప్పే నేపథ్యంలో హరిహర సుతుడుగా ఇద్దర్నీ ఏకంచేస్తూ ఉద్భవించినవాడే అయ్యప్ప.

### అయ్యప్ప చరిత్ర

ఏ పురాణేతిహాసాల్లోను మనకి తెలిసినంతవరకూ అయ్యప్ప ప్రస్తావన ఉండదు. అయితే భస్మాసురుని సంహ రించడంకోసం శ్రీహరి జగన్మోహినిగా అవతరించడం, భస్మాసురుడికి వరాన్ని అనుగ్రహించి తన నెత్తిమీదికి తెచ్చుకుని కష్టాల్లో పడిన పరమ శివుణ్ణి రక్షించడం, జగన్మోహినిగా ఉన్న శ్రీహరిని చూసి శివుడు మోహించి కొంతకాలం తనతో దాంపత్యం చేయడం, ఆ దాంపత్య కారణంగా ఒక బాలుడు పుడతాడు. అవతార పరిసమాప్తం అవుతున్న సమయంలో ఆ కుర్రవాణ్ణి శివకేశవులు ఒంటరిగా ఆ అడవిలో విడిచి పెడుతూ, ఇతర జంతుజాలంతో ఇతనికి ఎటువంటి ఆపదా కలుగకుండా రక్షగా మెడలో ఒక మణిని వేసి ఇద్దరు తమ లోకాలకు వెళ్ళిపోతారు. అక్కడితో ఆ ఇతిహాసం పూర్తవుతుంది. అయితే ఆ ప్రాంతాన్ని పరిపాలించే రాజు వేటకు రాగా ఆ అడవిలో హరిహరులకు పుట్టిన కుర్రవాడు ఒంటరిగా దొరకుతాడు. పిల్లలు లేని ఆ మహారాజు ఆ కుర్రవాణ్ణి దైవప్రసాదంగా భావించి తన రాణి చేతిలో ఉంచి, మణిసహితంగా దొరికిన కారణంచేత మణికంఠుడు అనే నామకరణం చేస్తారు. యుక్తవయసు వచ్చిన మణికంఠుడికి పట్టాభిషేకం చేయాలన్న తలంపుతో అతనిని సంప్రదించగా, అందుకు మణికంఠుడు తాను ధర్మసంస్థాపనకోసమే పుట్టిన కారణంచేత, తన తరువాత ఆ రాజదంపతులకు కలిగిన సంతానానికే పట్టాభిషేకం చేయమని, తాను బ్రహ్మచారిగా అడవికి పోయి తన అవతార కార్యక్రమాన్ని నిర్వహిస్తాననీ చెప్పి, రాజ్యత్యాగం చేసి శబరిగిరిని చేరతాడు.అక్కడి నుంచి హరిహర సుతుడుగా, అయ్యప్పగా, ధర్మశాస్తగా పిలవబడుతూ, అవతార విశేషం పూర్తి అవ్వగానే అదే శబరిగిరి మీద వెలిసి ఇప్పుడు అందరి పూజలూ, సేవలూ అందు కుంటున్నాడు.

## కొత్తబాబులుగుడ, సుంకరమెట్ట పంచాయితీలలో పర్యటించిన

# సీపీఎం పార్టీ మాజీ జెడ్పిటిసి కిలో సురేంద్ర



అరకులోయ (విజయభాను న్యూస్) : మండలంలోని సుంకర మెట్ట కొత్త బళ్ళుగూడ. పరిధిలోగల 29 గ్రామాలలో గురువారం సందర్శించి గ్రామంలో గల పలు సమ స్యల గురించి అడిగి తెలుసు కున్న సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సురేంద్ర కొత్తభా లూ గూడా పంచాయతీ లో 59 లక్షలతో త్రాగు నీటి గ్రావిటీ ద్వారా ప్రజలకు అందే విధంగా ప్రభుత్వం చేపట్టిన చర్యలను అస్తవ్యస్తంగా ఉందని మండిపడ్డారు తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి తాగునీటి ఎద్దడిని పనిచేయాలని ఆయన అన్నారు లేని పక్షాన గ్రామస్తులతో ఆందోళన కార్యక్రమం జరుగుతుందన్నారు.

## కోవెల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# ప్రకృతి వ్యవసాయ సాగు విధానాల్లో రైతులకు మెలుకువలు మరియు శిక్షణా కార్యక్రమం



అనంతగిరి (విజయభాను న్యూస్) : అనంతగిరి మండలం కాశీపట్నం పంచాయితీ మండపర్తి గ్రామమంలో కోవెల్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో...

ఎల్ఐసి హెచ్ఎఫ్ఎల్ వారి సహకారం తో లైఫ్ ప్రాజెక్ట్ నిర్వహణలో భాగంగా కోవెల్ ఫౌండేషన్ సీఈఓ వి.కృష్ణరావు ఆదేశాలు మేరకు ప్రాజెక్ట్, కో-ఆర్డినేటర్ ఎమ్ బొజ్జన్న అనంతగిరి హెచ్ఓ పద్మ మరియు కోవెల్ సిబ్బంది ఎస్ఆర్పి గంగమ్మ, సిసి.దారమ్మ, సన్యాసి రావు అందరు కలిసి 50 మంది కూర గాయలు సాగు చేసే రైతులకు ప్రకృతి వ్యవ సాయ విధానాల్లో... సాగు యాజమాన్య మరియు పురుగులు తెగుళు ్ల యాజమాన్య పద్ధతుల పై...

అలాగే ఘన, ద్రవ జీవామృతం తయారీ విధానం పై డెమో చేసి రైతులకు ఒక్క రోజు ప్రకృతి వ్యవసాయ శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## సత్యదేవుడ్ని దర్శించుకున్న

# దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్



అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామి వార్ని గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి.శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆయనకు ఆలయ మర్యాదలతో దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాథరావు,పిఆర్వో కొండలరావు ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదములు అందజేయగా ఈవో త్రినాథరావు శ్రీ స్వామివారి ప్రసాదమును, స్వామివారి శేష వస్త్రమును అందజేశారు.

ఈ కార్యక్రమంలో రాజమండ్రి ఆర్.జే.సి. సురేష్ బాబు, ఏఈవో ఎం.కె.టి.వి.ప్రసాద్ సూపరింటెం డెంట్లు బలువు సత్య శ్రీనివాస్, పర్వత నరేష్, ప్రత్తిపాడు సిఐ.కిషోర్ బాబు,స్థానిక ఎస్సై రవికుమార్,ఆరై భాస్కర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డాలర్ శేషాద్రికి ఘన నివాళులు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) :విశాఖ సాగర శ్రీవారి కార్తీక దీపోత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో వెంకోజిపాలెం సీఎంఆర్ ఫంక్షన్ హాల్లో ఇటీవల కాలం చేసిన తిరుమల తిరుపతి దేవస్థానంలో ఓఎస్డీగా సేవలందిస్తున్న శేషాద్రికి నగరానికి చెందిన పలువురు ప్రముఖులు ఘన నివాళులు నివాళులర్పించారు ఈ సందర్భంగా సంస్థ గౌరవ అధ్యక్షులు పి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ తిరుమల వెంకటేశ్వర స్వామికి తనదైన శైలిలో చక్కని సేవలందించిన డాలర్ శేషాద్రి విశాఖలో నిర్వహించిన కార్తీక మహా దీపోత్సవానికి విచ్చేసి విశాఖలో కాలం చేయటం దురదృష్టకరం అన్నారు సంస్థ చీఫ్ ప్యాట్రన్ మాఊరి వెంకట రమణ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సేవకి తన జీవితాన్ని అంకితం చేసిన ఘనత డాలర్ శేషాద్రికి దక్కుతుందన్నారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు సంస్థ కార్యదర్శి హిమాన్సు ప్రసాద్ డాలర్ శేషాద్రికి విశాఖపట్నంతో ఉన్న ఆధ్యాత్మిక అనుబంధాన్ని తెలిపారు ప్రతి సంవత్సరం డాలర్ శేషాద్రి జన్మనక్షత్రం రోజున ప్రత్యేకంగా ఆధ్యాత్మిక ఉత్సవాన్ని ఇకనుంచి నిర్వహించ నున్నామని ప్రకటించారు ఈ కార్యక్రమంలో సేవ ప్రతినిధులు పాల్గొన్నారు.

## యువతి యువకులు అందరూ

# మంచి వ్యక్తిత్వం అలవరుచుకోవాలి

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : తగరపువలస శ్రీ క్రిష్ణ డిగ్రీ కాలేజ్ ఆవరణలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యూత్ క్లబ్ డెవలప్మెంట్ కార్యక్రమం నిర్వహించినట్లు వాలంటీర్ టి. పైడిశంకర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువ అధికారి గొరిల్లా మహేశ్వర రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఈ యొక్క నెహ్రూ యువ కేంద్రం అనేది కేంద్ర క్రీడా యువజన వ్యవహారాల శాఖ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్నటు వంటిదనీ,ఎన్ వై కె స్వచ భారత్,క్లీన్ ఇండియా గ్రీన్ ఇండియా, స్పోర్ట్స్,మెడికల్ క్యాంపస్, బ్లెడ్ క్యాంప్స్,అన్ని రకాల సమాజ సేవ కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. సమాజంలో ప్రస్తుతం యువతీ యువకులు అందరు కూడా నేటి సమాజంలో చెడు వ్యసనాలు అలవరుచుకుంటూ భవిష్యత్తు నీవారి చేతులతో వారే నాశనం చేసుకుంటున్నారనీ అన్నారు. యువతి యువకులు అందరు కూడా మంచి వ్యక్తిత్వం అలవరుచుకుంటు దేశభక్తి తో సమాజ సేవకులుగా తమ వంతు స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చెయ్యాలని వారికి మా తరుపున కావలసిన సహకారం అందిస్తామనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ క్రిష్ణ కాలేజ్ కరస్పాండెట్ బి.నర్సింగ రావు ,జాతీయ అవార్డ్ గ్రహీత లీలా ప్రసాద్, లోడగల అచ్చన్న, ఎన్ జి ఓ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలు తుపాన్ లో

# పలు జాగ్రత్తలు తీసుకోవాలి

### విజయభాను ప్రతినిధితో వ్యవసాయ అధికారిణి చంద్రావతి



పరవాడ (విజయభాను న్యూస్) :జవెద్ తుఫాన్ దృష్ట్యా పరవాడ మండలంలో గల రైతున్నలు అందరూ పలు జాగ్రత్తలూ తీసు కోవాలానీ పరవాడ వ్యవసాయ అదికారణి చంద్రావతి తెలిపారు. గురువారం అయన విజయ భాను ప్రతినిధితో మాట్లడుతూ వాతావరణ సమాచార కేంద్రం ద్వారా రాబోయే మరో నాలుగు రోజుల్లో శ్రీకాకుళం,విజయనగరం, విశాఖపట్నం, ఉభయగోదావరి జిల్లాలో జవెద్ తుఫాన్ ప్రభావంగా బారీ నుండి అతిబారీ వర్షాలు పడే అవకాశాలు ఎక్కువుగా ఉన్నాయనీ అమె అన్నారు.కావున మండలములో గల రైతులు అందరూ వరికోత జరిగి ఉంటే వెంటనే కుప్పలుగా పెట్టుకోవాలానీ అన్నారు. ఒకవేళ వరికోతలు కొయకపోతే ఈనాలుగురోజులు కోతకోయకుండా వాయిదా వేసుకోవాలానీ సూచించారు.ఇటీవలే కురిసిన వర్షాలుకు చాలా మంది రైతులు నష్టపోయారుఅని అమె అన్నారు..రాబోయే జవీద్ తుపాన్ దృష్ట్యా రైతున్నలు అందరూ పలు జాగ్రత్తలు తీసుకోవాలానీ వ్యవసాయ అధికారణి చంద్రావతి కోరారు.

# అప్పికొండ సోమేశ్వర స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు



గాజువాక (విజయభాను న్యూస్) : కార్తీక మాసం శుభదినం పురస్కరించుకొని అప్పికొండ లో గల సోమేశ్వర స్వామి వారి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గాజువాక వైఎస్ఆర్సిపీ ఇంచార్జ్ దేవన్ రెడ్డి జ్వాలా దంపతులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# ఘనంగా అన్నసమారాధన



ములగాడ : జీవీఎంసీ 61వ వార్డులో శ్రీ గౌరీ పరమేశ్వర మహెూత్సవ సందర్భంగా భారీ అన్నదానం కార్యక్రమం జరిగినది. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో 61 వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ, జిల్లా గౌరీ సేవా సంఘం అధ్యక్షులు, రామ కృష్ణాపురం గౌరీ సేవా సంఘం సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# తమిళ సంగమ్ రక్తదానం



గాజువాక (విజయభాను న్యూస్) : స్టీల్ ప్లాంట్ ఉక్కు నగరం తమిళ సంగమ్ ఆధ్వర్యంలో ఉక్కు నగరం సిఐటియు కార్యాలయంలో గురువారం రక్తదాన శిభిరం నిర్వహించారు. దీనిని వి ఎస్ జి హెచ్ డాక్టర్ లుగూన్, డాక్టర్ రాధిక కిరణ్ ప్రారంభించారు. దీనిలో 100 యూనిట్స్ రక్తదానం జరిగింది. ఈ సందర్భంగా తమిళ్ సంఘం అధ్యక్షులు డాక్టర్ గిరి నాథ్ జిఎమ్ (సేఫ్టీ), వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ వెంకటేష్ జిఎమ్(సిఓ& సీసీపీ), స్టీల్ సిఐటియు వర్కింగ్ ప్రెసిడెంట్ కామ్రేడ్ జె. సింహాచలం మాట్లాడుతూ ప్రపంచాన్ని వణికిస్తున్న కోవిడ్ మహమ్మారి తో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, దీనికి తోడుగా అనేకమంది ప్రమాదాల బారిన పడి రక్తాన్ని కోల్పోతున్నారన్నారు. ఈ సమయంలో రక్త దానం చేయడం ద్వారా ప్రాణాలను కాపాడాలనే మహెూన్నత ఆశయంతో ఈ శిబిరాన్ని ప్రారంభించామని వారన్నారు. ఉక్కు నగరం తమిళ్ సంఘం ఆధ్వర్యంలో ఇది మొట్టమొదటి సారిగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని వారు వివరించారు. దీనికి సహకరించిన 'ఏఎస్ రాజా 'బ్లడ్ బ్యాంకు డాక్టర్ షిపాణీ నేతృత్వంలోని మేనేజర్ రవిశంకర్ తో కూడిన 8 మంది సభ్యులు పాల్గొన్నారని వీరికి మా సంఘం తరపున ప్రత్యేక అభినందనలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తమిళ సంగం సభ్యులు కె. పి. సుబ్రహ్మణ్యం, మొగిలేశ్వరన్, మోహన్, నరేన్, బాలాజీ, నాగలింగం తదితరులతోపాటు 100 యూనిట్ల రక్తదాన కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుఫాన్ పై

# గంగపుత్రులుకు అవగాహన కల్పిస్తున్న సిఐ పెదిరెడ్ల



పరవాడ (విజయభాను న్యూస్) : నేడు నుండి 5వతేథి వరుకు జవీద్ తుపాన్ దృష్ట్యా బారీనుండి అతీభారీ వర్షాలు పడే అవకాశం ఎక్కువుగా ఉంది అని పరవాడ సిఐ పెదిరెడ్ల ఈశ్వరావు తెలిపారు. కావున గంగపుత్రులు ఎవరు సముద్రంలోనికి చేపలు వేటకు వెళ్ళరాదు అని అన్నారు. తుఫాను ప్రభావంపై మత్స్య కారులు కు అవగాహన కల్పించారు. ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు సౌరద్యంలో సముద్రాన్ని నమ్ముకోనీ జీవనం సాగిస్తున్న గంగపుత్రులుకు సిఐ పెదిరెడ్ల ఈశ్వరావు పలు సలహాలు, సూచినలు తెలియపరిచారు.

ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న, సూరాడ ముత్యాల రావు, కోవిరి చిన ముత్యాలు, విఆర్వో అప్పారావు మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుని నిత్యాన్నదాన ప్రధకానికి రూ.1,00,000/- విరాళం



అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో...

ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్న దాన పథకానికి తూర్పు గోదావరి జిల్లా జగ్గంపేట కు చెందిన యర్రా అగ్నేశ్వరరావు రూ.1,00,000/- విరాళ మును దేవస్థానం కార్య నిర్వహణాధికారి వి.త్రినాథరావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో డిశంబరు 19వ తేదీన యర్రా.రామకృష్ణ పేరున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు.

ఈ సందర్భంగా దాతలను ఈవో త్రినాథరావు అభినందించారు.

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

### సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు




అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు అన్నారు. గురువారం స్థానిక పిహెచ్సికి సర్పంచ్ విమలా నాయుడు తన సొంత నిధులతో కంప్యూటర్ స్కానర్ ప్రింటర్ ను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లా డుతూ వైద్య వృత్తి పవిత్రమైనదని, అందుకే ప్రజలు గౌరవిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి అలేఖ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 61వ వార్డులో మేయర్, కమిషనర్లు పర్యటన



ములగాడ (విజయభాను న్యూస్) : జీవీఎంసీ 61వ వార్డులో గురువారం జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమీషనర్ డాక్టర్ జి లక్ష్మీశలు పలు విభాగాల అధికారులతో పర్యటించారు. ఈ పర్యటనలో వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ వార్డులో నెలకొన్న సమస్యలను స్వయంగా పర్యటన ద్వారా వారిరువురుకు చూపించారు. వెంకన్నపాలెంలో గల సుమారు 300 కుటుంబాలకు సరైన రహదారి లేదని కాలనీ ప్రక్కన గల చర్చి ప్రహరీ గోడ వలన రహదారి కుదించుకు పోవడంతో రాకపోకలు ఇబ్బందిగా ఉందని చర్చి యజమానితో చర్చించి ఆరడుగుల స్థలాన్ని కాలనీ ప్రజల రాకపోకలకు కేటాయింపజేయాలని అలాగే కాలనీలో గృహాలకు పట్టాలు లేవని, మంచినీటి సరఫరా కూడా సరిగ్గా జరగడం లేదని, కాలువలు శిథిలావ్యస్థకు చేరుకోవడంతో పూడికలతో కాలువలు నిండిపోయి వాడుక నీరు, వర్షపు నీరు నిల్వ ఉండడంతో దోమలు వృద్ధి చెంది అనేక వ్యాధులు ప్రబలుతున్నాయని కార్పొరేటర్ సుధ మేయర్ కు, కమీషనర్ కు దృష్టి కి తీసుకెళ్లారు. దీనిపై వారు మాట్లాడుతూ మంచినీటి సరఫరా సమయాన్ని పెంచుతామని, కాలువలకు మరమ్మత్తులు నిర్వహిస్తామని, చర్చి యాజమాన్యంతో సంప్రదించి శాశ్వత రహదారిని ఏర్పాటు చేస్తామని, ఇంటి పట్టాల విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అర్హత ఉంటే తప్పకుండా పట్టాలను కూడా మంజూరు చేస్తామన్నారు. అనంతరం ఇండస్ట్రియల్ కాలనీ సచివాలయం ఆవరణలో మొక్కలను నాటారు. తదుపరి కాలనీలో పర్యటించారు. ఆ కాలనీలో సెయింట్ ఆన్స్ కళాశాల ప్రహారీ ప్రక్కన చిన్నపాటి పార్క్ ను, అలాగే వార్డులో అంగన్ వాడీ కేంద్రాన్ని ఏర్పాటు తదితర సమస్యలను కార్పొరేటర్ మేయర్, కమీషనర్ దృష్టికి తీసులొని వెళ్ళారు. ఆయా సమస్యలను కూడా పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కొణతాల సుధతో పాటు జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి శాస్త్రి, జోనల్ కమీషనర్ ఎం మల్లయ్యనాయుడు, ఇఇ రత్నాలరాజు, డిఇ ఏడుకొండలు, ఎఎమ్ హెచ్ ఒ రాజేష్, ఎఇలు సత్యనారాయణ, కనకరాజు, టీపీఎస్ ప్రమీళా రాణి, శానిటరీ ఇనిస్పెక్టర్ నల్ల శ్రీనివాస్ యాదవ్, మలేరియా ఇనిస్పెక్టర్ బొడ్డేపల్లి సుధాకర్, సూపర్ వైజర్ దుల్లా శ్రీనివాసరావు, సచివాలయాల సిబ్బంది, పారిశ్రామిక ప్రాంత వైకాపా కన్వీనర్ దాడి (డిపో సత్యనారాయణ ఇతర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాడు-నేడు పనులను పరిశీలించిన వైసీపీ శ్రేణులు



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ గ్రామంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు-నేడు పథకం ద్వారా ఈ యొక్క ప్రభుత్వ పాఠశాల కు సుమారు 1 కోటి 16 లక్షలు రూపాయిల తో సరికొత్త రూపురేఖలు మార్చేందుకు నిధులు మంజూరయ్యాయి. ఈ నాడు-నేడు పనులును గురువారం నాడు-నేడు పథకం ద్వారా జరగవలిసిన అభివృద్ధి పనులను పరిశీలించి పాఠశా లలో చేయవలిసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు పై రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటిసి పైల సన్యాసిరాజు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు సలహలు సూచినలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, పెందుర్తి నియోజకవర్గ అగ్రిగోల్డ్ బాసట కమిటీ చైర్మన్ పైల హరీష్, పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు మరియు సర్వ శిక్షా అభియాన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నరసింహ రావు, ఏ. ఈ రత్నం, హై స్కూల్ హెచ్ ఎమ్ సురేఖ, పైల అప్పలనాయుడు, పైల పైడం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



దేవరాపల్లి, (విజయభాను న్యూస్): మండల కేంద్రంలోని శారదా నది వంతెన సమీపంలో గురువారం వాహనాల చెకింగ్ నిర్వహిస్తుండగా ఒక మోటార్ సైకిల్ పై గంజాయి తరలిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ పి. సింహాచలం తెలిపారు. ఈ విషయమే ఆయన గురువారం స్థానిక విలేకరులకు వివరాలు తెలిపారు. అరుకు వయా ఉప్ప మీదగా దేవరాపల్లి నుంచి ఏలూరు గంజాయి తరలించేందుకు రూ.30 వేల రూపాయలకు ఏలూరుకు చెందిన ఒక వ్యక్తి ను అరకు వ్యాలీ మండలం పద్మాపురం పంచాయతీ పెంపులగుడి గ్రామానికి చెందిన కొర్ర లోకేష్ కుమార్ ఎంపిక చేసుకుని గంజాయి తరలిస్తుండగా మా వాహనాల చెకింగ్ లో కొర్రలు లోకేష్ పట్టుబడ్డదన్నారు. గంజాయి వాహనం నడుపుతున్న వ్యక్తి పరారయ్యాడు. ఈ విషయమై కేసు నమోదు చేసి కోర్టు తరలించడం జరిగిందన్నారు. అలాగే ఇటీవలే ఆటోలో గంజాయి తరలిస్తు తప్పించుకున్న ఓ వ్యక్తి ను పట్టుకున్నట్లు వెల్లడించారు. మిగిలిన వారి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.అలాగే తుఫాన్ దృశ్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైవాడ జలాశయం గేట్లు విడుదల చేసే అవకాశం ఉన్నందున నదీ తీర ప్రాంత గ్రామాల్లో ఇప్పటికే దండోర వేయడం జరిగిందన్నారు. నదీ తీర ప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# మినుమలూరు గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి



పాడేరు (విజయభాను న్యూస్) : గ్రామ సచివాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే శ్రీమతికొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి. సచివాలయంలో పౌర సేవలు అందుతున్న తీరుపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. దిశా యాప్ వినియోగంపై మహిళా పోలీసును అడిగి తెలుసుకున్నారు. అవు చనిపోతే వచ్చే నష్ట పరిహారం పై పశుసంవర్ధక శాఖ సహాయకులునీ అడిగారు. సంపూర్ణ గృహ హక్కు స్కీముపై ప్రజల స్పందనను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే పథకాలు ప్రతీ ఒక్క లబ్ధిదారునికి చేరేలా చూడాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బంది పై ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మినుములూరు సర్పంచ్ లంకెల చిట్టెమ్మ, సీనియర్ పార్టీ నాయకులు కన్నా పాత్రుడుసతీష్, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ఆత్మ గౌరవ సభల ద్వారా ప్రజలకు వివరిస్తా
## టీడీపీ భీమిలి ఇంఛార్జ్ కోరాడ రాజబాబు



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తుందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రతీ వార్డుకి, గ్రామానికి తిరిగి ప్రజలకు వివరిస్తామని టి డి పి భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ కోరాడ రాజబాబు అన్నారు. స్థానిక టి డి పి కార్యాలయం లో గురువారం కోరాడ రాజబాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ బాబు మాట్లాడుతూ వైసీపీ అధికారం లోకి వచ్చి జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన ఈ రెండున్నరేళ్ళ కాలంలో కావలసినంత ప్రజా వ్యతిరేకతను మూటకట్టుకుందని వ్యంగ్యంగా అన్నారు. సామాన్య ప్రజలు బ్రతకలేని పరిస్థితికి వచ్చారని అన్నారు. అన్ని వ్యవస్థలను నాశనం చేస్తూ ప్రజలను భయ పెడుతూ, గందరగోళానికి గురిచేస్తూ పాలన చేస్తున్నారని అన్నారు. ఆర్థిక వ్యవస్థ కుదేలయి రాష్ట్రం అప్పుల ఊబిలోకి వెళ్లిందని అన్నారు. చివరకు ప్రదంగా, హుందాగా ఉండవలసిన శాసనసభ సమావేశాల్లో కూడా మహిళలపై అసభ్యకరమైన పదజాలం వాడుతూ కించపరిచే స్థాయికి వచ్చారని అన్నారు. అందుకే ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు చేరవేయడం, మహిళలపై అసభ్య కరమైన పదజాలం వాడుతూ శునకానందం పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వ పెద్దల పనితీరును ప్రజలకు వివరించేవిధంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ఆత్మ గౌరవసభలు నిర్వహించుటకు ప్రణాళిక తయారు చేశామని అన్నారు. భీమిలి నియోజకవర్గం అంతా 15 రోజుల పాటు జివిఎంసి పరిధిలో ఉన్న వార్డులు, గ్రామ పంచాయతీలలో కూడా ఈ సభలు నిర్వహిస్తామని కోరాడ రాజబాబు అన్నారు ఈ కార్యక్రమంలో టి డి పి రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి, భీమిలి రూరల్ అధ్యక్షులు డి.ఏ.ఎన్.రాజు, మాజీ జెడ్పిటిసి శరగడ అప్పారావు, తెలుగు మహిళా రాష్ట్ర కమిటీ నాయకులు కురిమిన లీలావతి, గోడి అరుణ, 1,2 వార్డుల అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, బడిగంటం నీలకంఠం తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అవంతి



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి.శ్రీనివాసరావు లక్ష్మీపురం శ్రీ శ్రీ శ్రీ అయ్యప్పస్వామి సేవాపీఠం దర్శించారు శ్రీ అయ్యప్పస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అట్లాగే స్వామివారు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.మంత్రి అవంతి మాట్లాడుతూ శ్రీ అయ్యప్పస్వామి సేవాపీఠం ద్వారా చేపడుతున్న నిత్యాన్నదాన కార్యక్రమాలు మరియు స్వామివారు అంబళం పూజాకార్యక్రమం చాలా అద్భుతంగా నిర్వహిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి సేవాపీఠం ధర్మకర్త గాడు తాతినాయుడు ని మంత్రి అభినం దించారు. మరిన్నీ ఆధ్యాత్మిక కార్య క్రమాలు నిర్వహించి స్వామి అనుగ్రహం పొందాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ ముత్తంశెట్టి మహేష్ భీమిలి జడ్పీటీసీ గాడు వెంకటప్పుడు ఎంపీపీ వాసురాజు వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు అయ్యప్పస్వామి సేవాపీఠం ధర్మకర్త గాడు తాతినాయుడు గురుస్వాములు గాడు శ్రీను కరుభుక్త అప్పలనారాయన నాయకులు చెల్లూరి పైడప్పుడు గుడ్డాల ఎల్లయ్య ,కాళ్ళ నగేష్ కుమార్ లక్ష్మీపురం సర్పంచ్ రామారావు నీలాపు సూర్యనారాయణ మరియు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘ అధ్యక్షుడు
## కొణతాల శ్రీనివాస్ అధ్యక్షతన
## బీసీ సంఘ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఒమ్మిడి గంగాధర్ నియామకం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు కొణతాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం యొక్క రాష్ట్ర అధికార ప్రతినిధి గా నేషనల్ కాంగ్రెస్ పార్టీలో సేవాదళ్ విభాగంలో మూడు రాష్ట్రాలకు కోఆర్డినేటర్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి సీనియర్ బీసీ నాయకులు బమ్మిడి గంగాధర్ గాని నియమించడం జరిగింది అలాగే ఆఫీస్ ఇన్చార్జిగా కోట కాత్యాయని గారిని నియమిస్తూ నియామక పత్రాలు సంఘం ఉపాధ్యక్షులు 35 వ వార్డు కార్పొరేటర్ విల్లు రీ భాస్కర్ రావు, మాజీ కార్పొరేటర్ సంఘం ఉపాధ్యక్షురాలు ఆలేటి హేమలత చేతుల మీదుగా అందజేయడం జరిగింది ఈ సందర్భంగా బమ్మిడి గంగాధర మాట్లాడుతూ...

నాపై నమ్మకం ఉంచి నాకు అప్పగించిన బాధ్యతలను నేను సక్రమంగా నిర్వర్తించి సంఘం అభివృద్ధికి బీసీల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సంఘం సలహాదారు సిటీ మోటర్ సంగీతరావుగారు కార్యదర్శి ఇపిల్ల అప్పారావు, అదనపు ప్రధాన కార్యదర్శి కోట రమేష్, పార్లమెంట్ కమిటీ కార్యదర్శి సత్యనారాయణ చారి, బోధల లక్ష్మీ, జి.వెంకట రావు, రమణ, జీవి భాస్కర్, బి.త్రినాధ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ యోజన వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో
## ఆదర్శ గ్రామంగా ఎంపికైన కొడిబ పంచాయతీ సాడ గ్రామం



అనంతగిరి (విజయభాను, న్యూస్) : స్మార్ట్ యోజన వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విశాఖ పట్నం జిల్లా రీజినల్ మేనేజర్ ఇందు పూడి సుధాకర్ మరియు ఏజెన్సీ ఇన్చార్జ్ చెండ.అయ్యప్ప అనంతగిరి మండలం కొండిబ పంచాయతీ సాడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు ఇంటింటా చెత్త తొట్టెలను మరియు అంగన్వాడి కేంద్రంలో ఆట వస్తువులను మరియు పాఠశాల పిల్లలకు ఆట వస్తువులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పేషెంట్ బెడ్స్ మెడికల్ కిడ్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో స్మార్ట్ యోజన వెల్ఫేర్ సొసైటీ అనంతగిరి ఎగ్జిక్యూటివ్ బంగురు.మహేష్ గారు అరకు వేల్లి ఎగ్జిక్యూటివ్ పట్టాసి ప్రదీప్ ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రోగ్రామ్ ఇంఛార్జి సోమల చంద్రశేఖర్, సర్పంచ్ పి.పున్నమ్మ ఎంపీటీసీ, ఆశ వర్కర్స్ అంగన్వాడీ కార్యకర్త సచివాలయం సిబ్బంది వార్డ్ మెంబెర్స్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్ఎస్ఎమ్ఇ చైర్మన్ ను కలిసిన డైరక్టర్ శీలం నదియా



పరవాడ (విజయభాను న్యూస్) :విశాఖపట్నం విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంకా రవీంద్రనాథ్ ని గురువారం విశాఖపట్నం ఎమ్ ఎస్ ఎమ్ ఇ డైరక్టర్ శీలం నదియా పుష్పగుచ్చం అందజేసి మర్యాద పూర్వకంగా కలిసి దుశాలువాతో సత్కరించారు. అనంతరము విశాఖపట్నం లో గల చిన్న తరహా పరిశ్రమలకు ఏ రకంగా అభివృద్ధి చేయాలో పలు అంశాలుపై చర్చించారు.

## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు సందర్భంగా ఉత్సవల ఏర్పాట్లు పై సమీక్ష సమావేశం



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : శ్రీ కనకమహాలక్ష్మి అమ్మ వారి మార్గశిర మాసోత్సవాలు సందర్భంగా నేటి సాయంత్రం 6 గంటలకు శ్రీ ఎం .వేణు గోపాల్ రెడ్డి సంయుక్త కలెక్టర్ వారి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో ఉత్సవల ఏర్పాట్లు పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది తదుపరి ఉత్సవములు గోడ ప్రతి ని ప్రారంభించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి వివిధ శాఖల అధికారులు పాల్గొనడం జరిగినది.

# ఆధ్యాత్మకతతో మానసిక ప్రశాంతత

### గురుస్వామి తోట వెంకటేష్



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : ఆధ్యాత్మకతతో మానసిక ప్రశాం తత లభిస్తుందని గురుస్వామి తోట వెంకటేష్ అన్నారు. గురువారం మండలంలో మడుతూరు గ్రామంలో గురుస్వామి తోట వెంకటేష్ 18 సార్లు అయ్యప్ప స్వామి మాల ధరించడంతో పీఠంలో స్వాములు ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో స్వాములు ఎమ్ శేషగిరి, వై శ్రీను, ఎమ్ రమణ, ఎన్ నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశంలో అధికార పక్షం సమస్యలు ఏకరువు

### అధిక శాతం హాజరైన సూపర్ సర్పంచ్‌లు



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు

గొలుగొండ (విజయభాను న్యూస్) : గొలుగొండ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిపి గజ్జలపు మణికుమారి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో అధికార పార్టీకి చెందిన సర్పంచ్‌లు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. కొత్తమల్లంపేట సర్పంచ్ పోలిరెడ్డి రాజుబాబు మాట్లాడుతూ ఓటిఎస్ పథకంలో గ్రామాల్లోకి అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు వెళితే ప్రజలు తమను నిలదీస్తున్నారన్నారు. ఇసుక లేకపోవడంతో ప్రభుత్వ భవనాలు, గృహ నిర్మాణాలకు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొత్తమల్లంపేటలో 15 రోజులుగా తాగునీటి సమస్య ఏర్పడిందన్నారు. నాగాపురం సర్పంచ్ యలమంచిలి రఘురాం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పింఛన్లు పొందుతున్న వారికి ప్రభుత్వం పింఛన్లు తొలగించడంతో తమను నిలదీస్తున్నారన్నారు. గ్రామంలో 18 మంది లబ్ధిదారులకు కాపు నేస్తం పథకంలో అర్హులైనప్పటికీ పథకం మంజూరు కాలేదని, దీనిపై సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అధికారుల తీరు ఇలాగే కొనసాగితే సర్పంచ్‌గా రాజీనామా చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామాల్లో మండల గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. జెడ్పీటీసీ సుర్ల వెంకట గిరిబాబు మాట్లాడుతూ ఆరిలోవ అటవీ ప్రాంతంలో ఆరు కిలో మీటర్ల రోడ్డు విస్తరణ పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని వెల్లడించారు. ఇదిలా ఉండగా సర్వసభ్య సమావేశానికి పది మందికి పైగా సూపర్ సర్పంచ్‌లు హాజరయ్యారు.

మండలంలో 17 గ్రామ పంచాయతీల్లో సుమారు పది గ్రామ పంచాయతీల్లో మహిళా సర్పంచ్‌లు కాగా సర్పంచ్‌ల భర్తలు సమావేశానికి హాజరైనప్పటికీ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించారు. ఈ సమావేశంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కరనాయుడు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ లెక్కల సత్యనారాయణ, ఎంపిడిఒ డేవిడ్‌రాజు, తహశీల్దార్ వెంకటేశ్వరరావు, ఈఒపిఆర్‌డి రఘురాం, పిఆర్ జెఇ డిల్లీశ్వరి, పిహెచ్‌సి వైద్యాధికారి శ్యామ్‌కుమార్, గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## మంత్రి అప్పలరాజు తక్షణమే క్షమాపణ చెప్పాలి : వీఆర్వోలు ధర్నా



ధర్నా చేస్తున్న మంత్రి

కొయ్యూరు (విజయభాను న్యూస్) : సచివాయాలకు వస్తే తరిమికొట్టాలని వీఆర్వోలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి సీదరి అప్పలరాజు వెంటనే క్షమాపణ చెప్పాలని కొయ్యూరు మండలంలోని వీఆర్వోలు సత్యనారాయణ, పండయ్య, మరియమ్మ డిమాండ్ చేశారు.

గురువారం నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. వీఆర్వోలను చులకనగా చూస్తున్న మంత్రిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మారుమూల ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు



తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

కొయ్యూరు (విజయభాను న్యూస్) : మావోయిస్టుల నుంచి పిఎల్‌జిఎ వారోత్సవాల నేపథ్యంలో కొయ్యూరు పోలీసులు అప్రమత్తమయ్యారు. కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు ఆధ్వర్యంలో కొయ్యూరు ఎస్సై దాసరి నాగేంద్ర, మంప ఎస్సై లోకేష్‌కుమార్ సిబ్బందితో కలిసి మారుమూల ప్రాంతాలైన బూదరాళ్ళ, బాలరేవుల, చింతవానిపాలెం ఘాట్ రోడ్డులో ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఎలాంఇ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటు న్నామని సిఐ స్వామినాయుడు తెలిపారు.

# అవంతి కాలేజీలో అతడు, ఆమె, ప్రియుడు సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్




భీమునిపట్నం (విజయభాను న్యూస్) : బిగ్ బాస్ ఫేమ్ కౌశల్ మందా, మహేశ్వరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న అతడు, ఆమె, ప్రియుడు సినిమా ప్రీరిలీజ్ ఫంక్షన్ తగరపువలసలోని అవంతి కాలేజీ ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ ఈ సినిమాకు కథ అందించి దర్శకత్వం వహించారు.ఈ కార్యక్రమంలో మంత్రి ముత్తెంశెట్టి శ్రీనివాసరావు హాజరయ్యారు.ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మెగాస్టార్ చిరంజీవి కి ఎన్నో సూపర్ హిట్లు ఇచ్చిన యండమూరి ఈ సినిమాకు కథ అందించడం సినిమా విజయం సాధిస్తుందనడానికి శుభసూచకమని అన్నారు. బిగ్ బాస్ విన్నర్ గా కౌశల్ మందా, తెలుగమ్మాయి మహేశ్వరికి ఈ సినిమాతో మంచి బ్రేక్ రావాలని కోరారు. తెలుగు సినిమాలను ప్రేక్షకులు బాగా ఆదరిస్తారని.. ఈ సినిమాను ఆదరించి సక్సెస్ చేయాలని అన్నారు. కౌశల్ మందా మాట్లాడుతూ.. సినిమా సక్సెస్ పై తనకు నమ్మకం ఉందని అన్నారు. విశాఖలో సినిమా ప్రమోషన్ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రేమ, సస్పెన్స్ జానర్ లో ఈ సినిమా తెరకెక్కిందని తెలిపారు. సునీల్, బెనర్జీ ఈ సినిమాలో మంచి పాత్రలు పోషించారని అన్నారు. ఈసినిమా ఫంక్షన్ కు విద్యార్థులు, అభిమానులు ఎక్కువగా హాజరయ్యారు. కౌశల్ మందాకు విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించింది. విద్యార్థులకు అభివాదం చేసి కౌశల్ వారిని ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో చిత్ర నిర్మాతలు రామ్ తుమ్మలపల్లి, అవంతి విద్యా సంస్థల వైస్ చైర్మన్ శ్రవణ్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ ముత్తంశెట్టి శివ నందీశ్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుని సన్నిధిలో ధన్వంతరి పూజ, ఆయుష్య హెూమం



అన్నవరం (విజయభాను న్యూస్) :తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం నందు కమిషనర్ వారి ఆదేశాల మేరకు బుధవారం ధన్వంతరీ జయంతి సందర్భముగా ఉదయం 9.30 ని.లకు శ్రీ స్వామివారి సన్నిధిలో ధన్వంతరీ హెూమం మరియు అయుష్ హెూమం ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు వెలంపల్లి. శ్రీనివాస్ చే ప్రారంభించి శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలు అందరికీ ఆయురారోగ్యాలు ఐశ్వర్యాలు కలగాలని కోరుతూ...

ధన్వంతరి, ఆయుష్య హెూమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు, ఏసి రమేష్ బాబు,రాజమండ్రి ఆర్.జే.సి.సురేష్ బాబు,సూపరింటెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్, దేవస్థానం అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐ యూనియన్ అన్నదాన కార్యక్రమం



అన్నదాన కార్యక్రమం జరుగుతున్న దృశ్యం

గొలుగొండ (విజయభాను న్యూస్) : ఎస్‌బిఐ ఎస్‌యుఎసి జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్‌జన్మదినం సందర్భంగా పేద గ్రామీణ వృద్ధులకు అన్నదానం చేయడం జరిగింది. యూనియన్ మెంబర్ల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న లెజెండరీ నాయకులు చంద్రశేఖర్ అని అనకాపల్లి రీజినల్ సెక్రటరీ పైలా ప్రసాదరావు కొనియాడారు. వృద్ధుల దీవెనలతో చంద్రశేఖర్ ఇంకా ఉన్నతంగా ఎదగాలని, అదేవిధంగా స్థానికులతో కలిపి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొలుగొండ బ్రాంచ్ సెక్రటరీ లింగేశ్వరరావు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఆత్మగౌరవం సభలు



అనంతగిరి (విజయభాను న్యూస్) : గుమ్మ పంచాయితీ లో ఆత్మ గౌరవ సభ ప్రజాసమస్యలపై చర్చ వేదిక కార్యక్రమం జరిగింది. ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు సివేరి అబ్రహం టీడీపీ అధ్యక్షుడు బుజ్జిబాబు ఆనంద్ జోగులు దేముడు పాల్గొన్నారు.

# నాగయ్యపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

దేవరాపల్లి, (విజయభాను న్యూస్): మండలంలోని నాగయ్యపేట రైతు భరోసా కేంద్రం వద్ద గురువారం సర్పంచ్ కర్రీ పుష్పా దేముడుబాబు, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులంతా చక్కగా వినియోగించుకోవాలని, దళారీ వ్యవస్థకు మోసపోవద్దని ఆమె రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ రైతు భరోసా విఏఏ బీల రామానాయుడు, పరవాడ రవి, గొర్లె మహాలక్ష్మినాయుడు, వంటాకు శీను, తమటపు శెంబునాయుడు, వార్డు మెంబర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఉత్తరాంధ్రకు తుపాను గండం.. సీఎం జగన్ సమీక్ష

అమరావతి (విజయభాను న్యూస్) : ఉత్తరాంధ్రకు 'జావద్' తుపాన్ ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఆయా జిల్లాల కలెక్టర్లు, సీఎంఓ అధికారులతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో గురువారం జరిగిన ఈ సమీక్షలో.. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ అధికారులను దేశించారు. అవసరమైన చోట్ల సహాయ శిబిరాలు తెరిచేందుకు అన్ని రకాలుగా ఏర్పాట్లు చేసుకోవాలని నిర్దేశించారు. లోతట్టు, ముంపు ప్రాంతాలు ఉంటే అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తుపాన్ వల్ల ఉత్పన్నమయ్యే పరిస్థితుల వల్ల ఏ ఒక్కరూ ఇబ్బంది పడకుండా చూడాలని సీఎం ఆదేశించారు. మరోవైపు ఉత్తరాంధ్రలో తుపాన్ సహాయ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించే బాధ్యతను ముగ్గురు సీనియర్ అధికారులకు అప్పగించారు. శ్రీకాకుళం జిల్లాకు హెచ్.అరుణ్‌కుమార్, విజయనగరం జిల్లాకు కాంతిలాల్‌దండే, విశాఖ జిల్లాలకు శ్యామలరావును నియమించారు. వారు వెంటనే ఆయా జిల్లాలకు చేరుకుని తుపాన్ సహాయ కార్యక్రమాల సమన్వయ, పర్యవేక్షక బాధ్యతలు స్వీకరించాలని సీఎం జగన్ ఆదేశించారు.

కాగా దక్షిణ థాయ్‌లాండ్ పరిసరాల్లో అల్పపీడనం ఏర్పడింది. ఇది అండమాన్ సముద్రం పరిసరాల్లోకి ప్రవేశించి, ఆ తరువాత పశ్చిమ వాయవ్యంగా పయనించి గురువారానికి వాయుగుండంగా మారి ఆగ్నేయ, తూర్పు మధ్య బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తుంది. ఆ తరువాత 24గంటల్లో(శుక్రవారం) వాయవ్యంగా పయనించి తుఫాన్‌గా మారనుంది. తుఫాను శనివారం ఉదయానికి ఉత్తరాంధ్ర తీరం దిశగా



రానుంది. మూడో తేదీ నుంచి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, దక్షిణ ఒడిశాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఉభయ గోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. దీనికి 'జావద్' అని నామకరణం చేశారు.


# ఎంపీ విజయసాయి రెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్



న్యూఢిల్లీ (విజయభాను న్యూస్) : రాజ్యసభ సభ్యులు, వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఉత్తరాంధ్ర జిల్లాల ఇంచార్జి వి. విజయసాయిరెడ్డి ని ఎమ్మెల్సీ, వైసీపీ విశాఖ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ గురువారం మర్యాద పూర్వకంగా కలసి , శాలువా వేసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జీవీఎంసీ పరిధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. అది నుంచి పార్టీ కి అహర్నిశలు కృషి చేస్తున్న పలువురికి నామినేటడ్ పదవులలో అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా విశాఖ నగర పరిధిలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రస్తావించారు. ఎమ్మెల్సీ గా తనకు అవకాశం కల్పించిందుకు మరొక్కసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

త్వరలో విశాఖలో పర్యటన లో ప్రజాదర్బార్, జీవీఎంసీ పరిధిలోని పలు కీలక అంశాలపై త్వరలో తెలియజేస్తామని అన్నారు.

# సచివాలయాన్ని సందర్శించిన కలెక్టర్ మరియు కమిషనర్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జివిఎంసి పరిధిలోని 8వ జోన్ అడివివరంల షిప్-యార్డ్ కాలనీలోని 524, 525, 529 నెంబర్లు గల సచివాలయాలను జిల్లా కలెక్టర్ ఎ. మల్లికార్జున, కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ సందర్శించారు. ఈ సందర్భంగా వారు కార్యదర్శులు నిర్వర్తిస్తున్న విధులను ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అన్ని పథకాలు గురించి అందరి కార్యదర్శులకు తెలిసి ఉండాలని, అప్పుడే ప్రజలకు మీరు పథకాల గురించి పూర్తిగా వివరించగలరని తెలియజేశారు. ప్రజలు పెట్టుకున్న అర్జీలను త్వరితగతిన పూర్తి చేయాలని, ఎటువంటి అలసత్వం ప్రదర్శించ రాదని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలని ఆదేశించారు. విపత్తులు సంభవించినప్పుడు అత్యవసర ఫోన్ నెంబర్లు మీకు, ప్రజలకు తెలియాలని, కోవిడ్ కొత్త వేరియంట్ దృష్ట్యా ప్రజలను అప్రమత్తం చేయాలని కోవిడ్ నిబంధనల గురించి పూర్తిగా మరోమారు తెలియపరచాలని ఆదేశించారు. అనంతరం వారి బయోమెట్రిక్ హాజరు పట్టికను, మూమెంట్ రిజిస్టర్ ను, డైరీని తనిఖీ చేశారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ చక్రవర్తి, శానిటరీ సెక్రటరీ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధిక లోడుతో తిరుగుతున్న వాహనాల పై ప్రత్యేక డ్రైవ్

## - 318 వాహనాలు పై కేసులు నమోదు -



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ నగరంలో అధిక లోడుతో తిరుగుతున్న వాహనాల పై ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని రావాణాశాఖ ఉప కమిషనర్ రాజరత్నం గురువారం ఒక ప్రకటనలో స్పష్టం చేసారు . ఇప్పటికే డ్రైవ్ లో 1.27 కోట్లు జరిమానా వసూలు చేసినట్లు వెల్లడించారు. ఇకపై రవాణా వాహనాల్లో అధిక లోడు వేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గత నెల జులై నుండి నవంబర్ 30 వ తేది వరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, అనకాపల్లి, అచ్చుతాపురం, పోర్టు ఏరియా, గాజువాక, ఆనందపురం, పెందుర్తి, సబ్బవరం తదితర ప్రాంతల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామన్న ఆయన తమ తనిఖీల్లో అధిక లోడుతో తిరుగుతున్న 318 వాహనాల పై కేసులు నమోదు చేసి రూ 1.27 లు కోట్లు జరిమానా వసూలు చేసామన్నారు . ప్రస్తుతం తనిఖీలు కొనసాగుతాయని పెర్కొన్నారు. తనిఖీల్లో యం.వి.ఐ. లు కె.వి.ప్రకాష్ రావు, వి వెంకట రావు , రాజా రావు, కె శ్రీనివాస్, డి.పి.రంగా రావు, బాలాజీ రావు, రోఖిమున్ని షా, వై శ్రీనివాస రావు, వేణు గోపాల రావు, ఎ.యం.వి.ఐ. లు సత్యనారాయణ, శ్రీధర్, అమృత కుమారి, శిరీష డ్రైవ్ లో పాల్గొన్నారు.

# తుఫానులో ప్రాణనష్టం లేకుండా ముందస్తు చర్యలు

## తుఫాను ప్రత్యేకాధికారి జె.శ్యామలరావు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జిల్లాలో తుఫాను సందర్భంగా ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ఉండేందుకు తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని తుఫాను ప్రత్యేకాధికారి, ఉన్నత విద్యప్రిన్సిపల్ కార్యదర్శి జె శ్యామలరావు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాతావరణ శాఖ సమాచారం మేరకు విశాఖ జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. నదులకు వాగులకు తీవ్రమైన వరద వచ్చే అవకాశం ఉంటుందని కొండవాలు ప్రాంతాలలో రాళ్ళు మట్టి తిరిగి పడే ప్రమాదం కూడా ఉందన్నారు. కాబట్టి ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైన ముందస్తు చర్యలన్నీ తూచా తప్పకుండా అమలు చేయాలన్నారు తుఫాను షెల్టర్లు, తాగునీరు, ఆహార పదార్థాలు, విద్యుత్తు, కమ్యూనికేషన్ సిస్టమ్, సరి చూసుకోవాలన్నారు. పరివాహక ప్రాంతాలను బట్టి రిజర్వాయర్లలో నీటి ని ముందుగా వదిలి వేయాలన్నారు తీవ్రమైన గాలులు, వరద, ముంపు సంభవించే ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రదేశాలకు ఎన్డీఆర్ఎఫ్ దళాలను తరలించాలి అన్నారు.చెట్లు తొలగించేందుకు, రోడ్లను వెంటనే ప్రాథమిక మరమ్మతులు చేపట్టేందుకు రెవెన్యూ పోలీస్ ఇంజనీరింగ్ యంత్రాంగాన్ని సిద్ధం చేయాలన్నారు. గ్రామ వార్డు సచివాలయ సిబ్బందిని పూర్తిగా వినియోగించు కోవాలన్నారు. జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున మాట్లాడుతూ తుఫాను ఎదుర్కొనేందుకు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నామని చెప్పారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులు, ఇప్పటివరకూ తీసుకున్న చర్యలు, పరిశీలన చేసిన స్థలాలు అందుబాటులో ఉన్న వనరులను గురించి తెలియజేశారు. ఈ రోజు వివిద శాఖల అదికారులతో కలసి క్షేత్రస్థాయి పరిశీలన చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీశ జాయింట్ కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి డి ఆర్ వో శ్రీనివాసమూర్తి రెవెన్యూ పోలీసు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్లెయిమ్స్ రిపోర్టులు పెండింగ్ లేకుండా చూడాలి

## జాయింట్ కలెక్టర్ ఎం.వేణుగోపాల రెడ్డి





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : స్పెషల్ సమ్మరీ రివిజన్ కు సంబంధించిన క్లెయిమ్స్ రిపోర్టులు పెండింగ్ లేకుండా చూడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.వేణు గోపాల రెడ్డి సంబందిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డివిజన్ మరియు మండల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా పురుషులు, స్త్రీలు ఓటరు లిస్టులను తయారు చేయాలన్నారు. రానున్న మూడు రోజుల్లో తుఫాన్ వార్నింగ్ వచ్చినందున మండల అధికారులు ముందస్తు జాగ్రత్తలను చేపట్టాల్సిందిగా ఆదేశించారు. ఇరిగేషన్, ఆర్ అండ్ బి , వ్యవసాయం, జి.వి.ఎం .సి., డివిజన్ స్థాయి అధికారులు వారి పరిధిలో గల పెద్ద చెరువులు, డ్యామ్ లు , రిజర్వాయర్లలో నీటి సామర్థ్యాన్ని పరిశీలించాలన్నారు.

వ్యక్తిగత తనిఖీలను చేసి ప్రమాదం ఉండే ప్రాంతాలలో ఇసుక బస్తాలను సిద్ధం చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ప్రజలను తరలించడానికి పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలన్నారు. ఆ కేంద్రాలలో అన్ని రకాల మౌళిక వసతులను ఏర్పాటు చేయాలన్నారు. మండల అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది వాలంటీర్లతో తుఫాన్ ను ఎదుర్కొవడానికి ముందస్తు చర్యలతో సిద్ధంగా ఉండాలన్నారు. ప్రాణనష్టం ఎట్టి పరిస్థితుల లోను జరగకుండా చూడాల న్నారు. శిధిలా వస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సి ఉంటుంద న్నారు. వ్యవసాయానికి సంబందించి పంటలు నష్టపోకుండా తుఫాను తీరం దాటేవరకు రైతులు పొలం పనులకు వెళ్లకుండా చూడాలని కోసిన పంటలను కుప్పలుగా వేసి క్రాప్ డామేజ్ కాకుండా చూడాలన్నారు. కల్లాల్లో ఉన్న ధ్యానాన్ని వెంటనే ఆర్.బి.కె.లలో దాన్యం కొనుగోలు చేయాలన్నారు. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లకుండా ముందుగా అలర్టు చేయాలన్నారు. అధికారులు, సిబ్బందికి సెలవులను రద్దు చేయాలన్నారు. జనరేటర్లను పునరావాస కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలన్నారు. ఎంత మంది ప్రజలను తరలించినది పూర్తి వివరాలతో కూడిన నివేదికను పంపించాల్సి ఉంటుందన్నారు. సివిల్ సప్లయ్స్ కు సంబందించి బియ్యం, పప్ప దినుసులను అందుబాటులో ఉంచాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, వ్యవసాయ శాఖ జెడి లీలావతి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రంగయ్య, ప్రమీల గాంధీ, ఇరిగేషన్, ఎలక్షన్ డిటిలు తదితరులు హాజరయ్యారు.

# కాలనీ సమస్యల పరిష్కారానికి మేయర్ హామీ

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. గురువారం ఆమె క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఐదవ జోన్ 61వ వార్డులో మల్కాపురం, రామకృష్ణా పురం, ఇండస్ట్రియల్ కాలనీ, వెంకన్నపాలెం పరిసర ప్రాంతాలలో జివిఎంసి కమిషనర్ డాక్టర్. జి. లక్ష్మీశ, వార్డు కార్పొరేటర్ కొణతాల సుధతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలోని పలు సమస్యలను నగర మేయర్, కమిషనర్ దృష్టికి కార్పొరేటర్ తీసుకురాగా వాటన్నిటినీ వారిరువురు పరిశీలించారు. ఈ సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ స్థానిక కార్పొరేటర్ సూచించిన విధంగా కాలనీలో పదిహేను వందల కుటుంబాలకు సరైన రహదారి లేదాని తెలుపగా రహదారికి ఆనుకొని ఉన్న చర్చి యాజమాన్యంతో మాట్లాడి శాశ్వత రహదారి ఏర్పాటు చేసేలా చేస్తామని తెలిపారు. కాలువల్లో పూడికలు, రోడ్లు ఇరువైపులా వ్యర్థాలు అధికంగా ఉన్నాయని వాటిని వెంటనే తొలగించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. కాలువలు, రోడ్లు శిథిలావస్థలో ఉండటం వలన వర్షపు నీరు చేరి దోమలు వృద్ధి చెందుతున్నాయి అని, కాలువలు, రోడ్లు వార్డు అభివృద్ధి పథకంలో ఇప్పటికే చేర్చబడి ఉన్నాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కాలనీలో తాగునీరు ఇచ్చే సమయం తక్కువగా ఉందని, సమయాన్ని పెంచాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వార్డులో ఒక పార్కు, అంగన్వాడి కేంద్రం ఏర్పాటుచేస్తామని, ఇందిరా ప్రియదర్శిని కాలనీలో కూడా కాలువలో నీరు సరిగా పోవడం లేదని తలపాగా పరిశీలన చేసి మరమత్తులు చేయిస్తామని తెలిపారు. అనంతరం ఇండస్ట్రియల్ కాలనీలో ఉన్న సచివాలయ ఆవరణలో మేయర్, కమిషనర్ మొక్కలు నాటారు.

ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎంఎస్ఎల్ జి శాస్త్రి, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, కార్యనిర్వాహక ఇంజనీరు రత్నాలరాజు, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు ఏడుకొండలు, ఎఎంఒహెచ్ రాజేష్, సహాయక ఇంజినీర్లు సత్యనారాయణ, కనకరాజు, టిపిఎస్ ప్రమీల, శానిటరీ ఇన్స్పెక్టర్, మలేరియా ఇన్స్పెక్టర్, సచివాలయ సిబ్బంది, ఇతర వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com